శ్రీః

ఆంధ్ర సంస్కృత కోశము

సంపాదకులు

డా. పుల్లెల శ్రీరామచంద్రుడు

శ్రీ తప్పగంతుల లక్ష్మణ శాస్త్రి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - హైదరాబాదు - 4

ఆంధ్ర ప్రదేశ
సాహిత్య అకాడమి

శ్రీ

ఆంధ్ర సంస్కృత కోశము

సంపాదకులు

డా. పుల్లెల శ్రీరామచంద్రుడు

శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - హైదరాబాదు - 4

1971

ప్రథమ ముద్రణ : 1971.

ప్రతులు : 1000

L. 7356

వెల రూ. *15-00*

సుందరయ్య గ్రంథాలయ సంస్థ
A C.No 97854

ముద్రణ :
బి. వి. ఆర్. బాల్‌రెడ్డి అండ్ కంపెని,
సికింద్రాబాదు,

తొలిపలుకు

తెలుగులో ద్విభాషా నిఘంటువులు చాల కలవు. కాని అచ్చ తెలుగు పదానికి సంస్కృత పర్యాయపదములు చూపు తెలుగు నిఘంటువు ఒక్కటికూడ లేదు. సంస్కృతాంధ్రములకు గల సన్నిహిత సంబంధము దృష్టిలోనుంచుకొన్నప్పుడు, తెలుగు సంస్కృత కోశము యొక్క ఆవశ్యకత స్పష్టముగా కనిపించుచున్నది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పక్షాన ఇటువంటి నిఘంటువునొక దానిని ప్రకటించవలెనని పండితులు చాలమంది సూచించగా మా అధ్యక్షులైన డా. బెజవాడ గోపాలరెడ్డిగారు దీనిని అకాడమీ సంస్కృత సలహా సంఘములో చర్చించి యిందుకొక ప్రణాళిక రూపొందించవలెనని సభ్యులను కోరినారు.

1964 సంవత్సరము జూన్ నెలలో శ్రీ స్వామి శివశంకరస్వామి గారి అధ్యక్షతన సమావేశమైన సంస్కృత సలహా సంఘములో ఈ విషయమై సమగ్రముగా చర్చించి సుమారు 550 పేజీలు గల ఒక నిఘంటువును సిద్ధముచేయవలెననియు, ఇందులో 25,000 పదాల వరకు ఉండవలెననియు, ఇందులో తద్భవాలనుకూడ చేర్చవలెననియు నిర్ణయించి యీ కార్యభారము డా. పుల్లెల శ్రీరామచంద్రుడు, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గార్లకు అప్పగించుటకు తీర్మానించనైనది. ఈ పండితు లిరువురు మాకోరిక ప్రకారము నిర్ణయించిన గడువులో, ఈ నిఘంటువును సిద్ధముచేసి యిచ్చినారు. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ పక్షాన ఈ ఉభయులకు కృతజ్ఞతానేక వందనములు. ఈ ఆంధ్ర సంస్కృతకోశము విద్యార్థులకే కాక ఉభయ భాషాభిమానుల కందరికిని ఉపయుక్తము కాగలదని విశ్వసించుచున్నాను.

హైదరాబాదు
జనవరి 1, 1971.

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి.

శ్రీః

పీఠిక

ఈ ఆంధ్ర సంస్కృత కోశమునందు దాదాపు 25,000 అచ్చతెలుగు పదములకును తద్భవ పదములకును సంస్కృత పర్యాయపదములు చూపి యున్నాము. తత్సమ పదములను గ్రహింప లేదు.

ఇతర నిఘంటువులకును ఈ నిఘంటువునకును ప్రధానముగ ఒక్క భేదము కలదు. సాధారణముగ ఒకభాషకు మరియొక భాషలో నిఘంటువు వ్రాయవలె నన్నచో మొదటి భాషలోని పదములకు రెండవ భాషలో అర్థము లను చూపించిన చాలును. ఉదాహరణమునకు - సంస్కృతాంధ్ర నిఘంటువు వ్రాయవలసియున్నపుడు 'గృహం' అను సంస్కృత పదమునకు అర్థముగ 'ఇల్లు' అను ఒక్క తెలుగు పదమును ఇచ్చిన చాలును. ఇట్లే 'గమ్' అను ధాతువునకు 'వెళ్లుట' అను అర్థము ను ఒక్క పదముచే తెలిపిన చాలును. 'గృహం' 'గమ్' అను శబ్దములకు తెలుగులోనున్న పర్యాయపదముల నన్నిం టిని చూపవలసిన పని లేదు. తెలుగు తెలిసినవారు సంస్కృతపదముల అర్థ మును తెలిసికొనుటకై ఉద్దిష్టమైన దా నిఘంటువు. కాని ఈ నిఘంటువు సంస్కృత భాషావేత్తలు తెలుగుపదముల అర్థమును తెలిసికొనుటకై ఉద్దిష్ట మైనది కాదు. తెలుగు తెలిసినవారు ఆయా తెలుగు పదములకు సంస్కృత ములో ఏవి పర్యాయపదములో తెలిసికొనుటకై ఇది ఉపయోగింప వలెను. అందుచే తెలుగు పదములకు సంస్కృతములోని ప్రసిద్ధములగు పర్యాయ పదము లన్నిటిని ఇందు చూపియున్నాము. ఈ విషయమున సర్. యమ్. మోనియర్ విల్లియమ్స్ పండితుడు వ్రాసిన ఆంగ్ల సంస్కృత నిఘంటువు మాకు చాలవరకు మార్గదర్శకమైనది. అచ్చటచ్చట నామలింగానుశాసనము, అభిధానరత్నమాల మొదలగు సంస్కృత నిఘంటువులు, ఆప్టే, విల్లియమ్స్ పండితుల సంస్కృతాంగ్ల నిఘంటువులు, సిద్ధాంతకౌముది మొదలగువాటి సహాయముకూడ తీసికొనబడినది.

తెలుగు ధాతువులకు సమానార్థకములగు సంస్కృత ధాతువునిచ్చి దాని ప్రక్కనే, కుండలిలో, ఆ ధాతువు ఏ గణమునకు చెందినదో ఆ గణమును, లట్ ప్రథమ పురుషైక వచనరూపమును చూపుటద్వారా, అది పరస్మై పదియా. ఆత్మనేపదియా, ఉభయపదియా అను విషయమును సూచించి, పిమ్మట దాని క్త ప్రత్యయాంత తుమున్ ప్రత్యయాంతరూపములుకూడ చూప బడియున్నవి. ఉదాహరణమునకు - 'చేయు' అను ధాతువునకు అర్థముగ

'కృ' అను ధాతువు నిచ్చి కుండలిలో (8గ. కరోతి - కురుతే - కర్తుం-కృత) అని చూపబడినది. దీనిచే ఈధాతువు ఉభయపదియని తెలియును. 'తుమున్' ప్రత్యయాంతమగు 'కర్తుం' అను రూపము నిచ్చుటచే గుణనిషేధము ప్రవర్తింపని తృచ్. తృన్, తవ్యత్, ల్యుట్ (అన)మొదలగు ప్రత్యయములు వచ్చినపుడు 'కర్తా' కర్తవ్యమ్' 'కరణమ్' ఇత్యాదిరూపము లగునని ఊహించుకొనవచ్చును. 'కృత' అను క్తప్రత్యయాంతరూపమును చూపుటచే కిత్త్వాదులచే గుణనిషేధప్రయోజకము లగు క్తవత్, క్తిన్, క్త్వా మొదలగు ప్రత్యయములు పరమగునపుడు గూడ 'కృతవాన్' 'కృతిః' 'కృత్వా'ఇత్యాది రూపము లగుననిఊహించు కొనవచ్చును. పదవ గణమునందలి ధాతువులును, ప్రేరణార్థకణిజంతములును సాధారణముగ ఉభయపదులుగ నుండును. ఈ సామాన్య నియమమునకు గల అపవాదములను వ్యాకరణముద్వారా తెలిసికొనవలెను.

సాధారణముగ ఇకారాంత ఉకారాంత, ఋకారాంత, ఓకారాంత శబ్దముల లింగము విషయమున సందేహము కలుగుచుండును గాన 'విధిః''మతిః' ఇత్యాది శబ్దముల ప్రక్క కుండలిలో వాటి లింగములు సూచింపబడినవి. 'తిరస్కారః' 'గర్హా' 'గర్హణమ్' ఇత్యాది పదముల విషయమున సందేహముండదు గాన వాటి లింగము సూచింపబడలేదు. సమానార్థకములగు తెలుగుపదములు రెండు మూడు వచ్చినపుడు వాటి సంస్కృత పర్యాయపదము లన్నిటిని మొదట వచ్చిన పదము క్రింద మాత్రమే యిచ్చి రెండవ పదము క్రింద 'మొదటి పదమును చూడవలెను' అని సూచింపబడినది. ఉదాహరణమునకు - 'అరుగు' 'పోవు' అను సమానార్థక పదములలో 'అరుగు' అనునది మొదట వచ్చును గాన సంస్కృత పర్యాయపదము లన్నిటిని ''అరుగు'' క్రింద ఇచ్చి 'పోవు' క్రింద ''చూ. అరుగు.'' అని వ్రాయబడినది. ఇచ్చిన పర్యాయ పదములనే మరల ఇచ్చుటచే గ్రంథ విస్తరమగును గాన లాఘవదృష్టియే ఇందులకు కారణము.

ఇందలి తెలుగు పదములు కొట్ర లక్ష్మీనారాయణశాస్త్రిగారు రచించిన ''శుద్ధాంధ్ర ప్రతిపదార్థ పర్యాయ పద నిఘంటువు''నుండి చాలవరకు తత్క్రమానుసారముగనే గ్రహింపబడినవి. శబ్దరత్నాకరాదులందు సానుస్వార ప్రథమాక్షరము లగు 'తాంబాళము' మొదలగు పదములను మొదటచూపి, పిమ్మట అర్ధానుస్వారముగల 'తాఁకించు' మొదలగు పదములను చేర్చి, ఏ అనుస్వారమును లేని పదములను వాటి యనంతరము చేర్చెడు పద్ధతి అవలంబింపబడినది. పూర్ణానుస్వారము గల పదముల విషయమున చిక్కు లేదు గాని అర్ధానుస్వారము గల పదములను నిఘంటువునందు చూడవలసి

వచ్చినపుడు, ఆ చూచువారికి ఈ పదమునందు అర్ధానుస్వారమున్నది, అని తెలిసి యుండవలెను. లేకున్నచో మొదట నిరనుస్వారపదమునకై వెదకి, అది లభించనిచో అర్ధానుస్వారముగల పదములలో వెదక వలసి యుండును; లేదా తద్భిన్న క్రమమును అనుసరింపవలసి యుండును. ఏ పదములలో అర్ధానుస్వారమున్నదో ఝుటితిస్ఫూర్తిగల ప్రాచీన పండితు లకు ఆ నిఘంటువు లవలంబించిన పద్ధతి ఉపయుక్తమే యైనను, అర్ధాను స్వారవ్యవహారము లుప్తప్రాయమైన ఈ రోజులలో చాలమంది పైన చూపిన క్రమను సహింపవలసి యుండును. అందుచేతనే కాళ్ళకూరి లక్ష్మీ నారాయణ శాస్త్రిగారు తమ నిఘంటువునందు, పూర్ణానుస్వారము గల పదములను మాత్రమే మొదట ఇచ్చి, అర్ధానుస్వారమును అవిద్య మానవత్తుగ భావించి, అట్టిపదములను కేవల వర్ణక్రమానుసారముగ ఇతర పదములతోపాటు ఇచ్చి యున్నారు. ఈ నిఘంటువునందు గూడ ఆ పద్ధతినే అనుసరించి యున్నాము.

తెలుగు పదములకు సరియగు సంస్కృతపదములను నిర్ణయించుట యందును, తెలుగు పదములకు ఆంగ్లభాషలోని పర్యాయపదముల నభ్యూ హించి తత్సహాయముచే ఆంగ్ల సంస్కృత కోశమునందలి పదముల నన్వే షించి గ్రహించుట యందును, కొన్ని పొరబాట్లు జరిగియుండవచ్చును. గుణైక పక్షపాతులగు సహృదయులా దోషములను మన్నింపగలరనియాశించు చున్నాము.

ఆంధ్రాది భాషాగ్రంథములతోపాటు సంస్కృత గ్రంథములను ప్రకా శింప చేయుటయందు అమిత శ్రద్ధ చూపుచున్న ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకా డమీ వారికి, ముఖ్యముగ అధ్యక్షులగు డా. బెజవాడ గోపాలరెడ్డి గారికిని, కార్యదర్శులగు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారికిని సంస్కృత ప్రపంచ మెంతయో ఋణపడి యున్నది

యత్కృపాలేశసంసర్గాత్కోశః సఙ్కలితో మయా
తస్మైవ జానకీజానేః పదయోరయమర్ప్యతే.

ఇట్లు

1-1-1971 — పుల్లెల శ్రీరామచంద్రుడు

హైదరాబాదు. — కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

శ్రీః

సంకేత సూచిక

అక.	అకర్మకము.
అవ్య.	అవ్యయము.
ఉప.	ఉపసర్గము.
ఋ.	ఋకారాంతము.
ఓ.	ఓకారాంతము.
కర్మ.	కర్మణిప్రయోగము.
క్రి. విణ.	క్రియావిశేషణము.
గ.	గణము.
చ్.	చకారాంతము.
చూ.	చూడుడు.
జ్.	జకారాంతము.
త్.	తకారాంతము.
ద్.	దకారాంతము.
ద్వి. వ.	ద్వివచనము.
ధ్.	ధకారాంతము.
న్.	నకారాంతము.
న.	నపుంసకలింగము.
నామ.	నామధాతువు.
స్.	సకారాంతము.
పు. లేక పుం.	పుంలింగము.
పై.	పైసన్.
ప్రే.	ప్రేరణార్థకము.
బ. వ.	బహువచనము.
భావే.	భావేప్రయోగము.
మ్.	మకారాంతము.
మొ.	మొదలగునవి.
ర్.	రేఫాంతము.
వ్.	వకారాంతము.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
శ్.	శకారాంతము.
ష్.	షకారాంతము.
స్.	సకారాంతము.
సక.	సకర్మకము.
సర్వ.	సర్వనామము.
స్త్రీ.	స్త్రీలింగము.
హ్.	హకారాంతము.

శ్రీః

శ్రీ మహాగణాధిపతయే నమః

ఓం నమః పరాదేవతాయై

ఆంధ్ర సంస్కృత కోశము

అ

అ. 1. వర్ణమాలాయాం ప్రథమం అక్షరం. 2. ఏవ (అవ్య)

అంక. వి. 1 పార్శ్వః; పార్శ్వభాగః పక్షః, పక్షకః, పక్షభాగః, అంకః. 2. కంఠో పరిస్థాయాః ధురః కంఠాధఃప్రాపణం.

అంకకాఁడు. వి. కలహకారి(న్); ద్వన్ద్వకారి(న్); కలికారకః; భేదకరః.

అంకణము. వి. అంగణం .2. శాలా, కోష్ఠః, ఆవాసః, అగారం, గృహం.

అంకనము. వి. లక్షణం, చిహ్నం, లాంఛనం, ధ్వజః, అభిజ్ఞానం, ప్రజ్ఞానం, లింగం, లక్ష్యం వ్యంజకః-కం సూచనా సూచకం.

అంకపొంకములు. వి. 1. శీఘ్రతా-త్వం, సత్వరతా ద్రుతతా క్షిప్రతా క్షైప్ర్యం, త్వరా, త్వరణం, అవిలమ్బః, లఘుతా, వేగితా. 2. క్రోధః, కోపః, అమర్షః, రోషః, చేతోవికారః 3. వైరం, వైరితా శత్రుతా, రిపుతా, అరితా, శాత్రవం, ద్వేషః, విరోధః, ప్రతిపక్షతా, అప్రీతిః (స్త్రీ). 4. విణ. బహుః - హుః - హ్వీ- హు; బహులః-లా-లం; ప్రచురః; విపులః; భూరిః-రిః-రి; భృశః; గాఢః; నిర్భరః; అత్యంతః; అత్యర్థః; అతిమాత్రః; నితాంతః; ప్రాజ్యః; పుష్కలః; భూయాన్ - యసీ - భూయః (స్) భూయిష్ఠః; ప్రభూతః; ఉత్కటః, పురుః - రుః - రు; పురుహాః; పురుహుః-హుః-హు; అదభ్రః; స్ఫిరః, అతివేలః. 5. విణ. ఉగ్రః-గ్రా-గ్రం; దారుణః-ణా-ణం. తీక్ష్ణః - క్ష్ణా-క్ష్ణం, తీవ్రః-వ్రా-వ్రం, చండః-డా-డం, ప్రఖరః-రా-రం.

అంకపొంకాలు. చూ. పై .

అంకము. వి. నిందా, పరివాదః, జుగుప్సా-ప్సనం, ఉపక్రోశః, తిరస్కారః, ఉపాలంభః, ఆక్షేపః, గర్హా, గర్హణం, కుత్సా, నిర్వాదః అవర్ణః, అర్దనం,

అంకమ్మ. వి. కాచిత్ గ్రామదేవతా.

అంకవన్నియ. వి. అశ్వపార్శ్వలంబినీ పదక్షేపార్థకటకాన్వితా రజ్జుః.

అంకవన్నె. చూ. పై

అంకాపొంకములు. చూ. *అంకపొంకములు*,

అంకాపొంకాలు. చూ. పై.

అంకించు. 1. అక. అత్యంతం నన్ద్ (1 గ. నన్దతి-న్దితుం) ఆనన్ద్; హృష్(4. గ. హృష్యతి-హర్షితుం) హ్లాద్ (1 గ. హ్లాదతే-దితుం) ఉల్లస్ (1 గ. లసతి-సితుం-త) మద్ (4 గ. మాద్యతి, మదితుం, మత్త) 2. సక. చల్ (ప్రే. చాలయతి-యితుం) విచల్, సంచల్ 3. సక. భ్రమ్ (ప్రే. భ్రమయతి, భ్రామయతి) 4. సక. చుర్ (10 గ. చోరయతి-యితుం-రిత) హృ (1 గ. హరతి - హర్తుం. - హృత) ముష్ (9 గ. ముష్ణాతి-మోషితుం-షిత) స్తేన్ (10 గ. స్తేనయతి - యితుం - నిత) చౌర్యం కృ; స్తేయం కృ.

అంకియ. వి. 1. సంఖ్యా. 2. వశతా-త్వం,

వశితా-త్వం, వశ్యతా, నిఘ్నతా, అధీనతా, పరతంత్రతా.

అంకియము. వి. వృషభాదిపీఠ నిక్షిప్త భార స్యైకః పార్శ్వభాగః.

అంకిలి. వి. 1. గండమూలం, కపోలమూలం, 2. విపత్ (ద్ స్త్రీ), ఆపత్ (స్త్రీ) అపకాలః, అపచయః, 3. విఘ్నః, అన్తరాయః, వ్యాఘాతః, ప్రత్యూహః, ప్రతిబన్ధః-న్ధకం రోధః-ధనం, ఉపరోధః, సంరోధః, నిరోధః, స్తంభః-భనం, ప్రతిష్టంభః, విఘాతః-తం, బాధా-ధః-ధకః 4. ఖేదః, ఆధిః, మనోదుఃఖం, మనస్తాపః, క్షోభః.

అంకిలిపడు. అక. విఘ్నః, ఆపత్ (1 గ. పతతి-తితుం-తిత.)

అంకిలిపెట్టు. సక. 1. రుధ్ (7 గ. రుణద్ధి-రోద్ధుం-రుద్ధ) ప్రతిరుధ్, విరుధ్, ఉపరుధ్, సంరుధ్, స్తంభ్. (ప్రే. స్తంభయతి-యితుం, 9 గ. స్తభ్నాతి - స్తంభితుం, స్తబ్ధ-స్తంభిత) విష్టభ్, ప్రతిబన్ధ్ (9 గ. బధ్నాతి-బద్ధుం బద్ధ) బాధ్ (1 గ. బాధతే-ధితుం-ధిత) విహన్ (2 గ. హన్తి-న్తుం-హత) వ్యాహన్, ప్రతిహన్. విఘ్న (నామ. విఘ్నయతి-యితుం-ఘ్నిత) వృ. (10 గ. వారయతి-యితుం-రిత)నివృ, వినివృ, ఆవృ, సమావృ, ప్రతిషిధ్ (1 గ. సేధతి-ద్ధుం-సిద్ధ) రోధంకృ, అవరోధంకృ; ప్రతిబంధం కృ.

అంకిళ్లు. వి. కపోలఫలకః. గండఫలకః-కం.

అంకు. 1 చూ. అంకమ్మ. 2 చూ. 1. అంకిలి

అంకులు. వి (బవ). దేవః,. దేవతా, సురః, అమరః, విబుధః, అనిమిషః, అజరః, చిరాయుః,

అంకుసంబుమాద్రి. వి. మూలా (నక్షత్రం)

అంకుసము. వి. అఙ్కుశః, ప్రతోదః, శృణిః (స్త్రీ) తోదనం, తోత్త్రం, ప్రాజనం, ప్రవయణం.

అంకె. వి. 1. సంఖ్యా, అంకః, 2. సంయమః, యంత్రణం, అధికారః, అధీనతా. 3 చూ. 1అజ్జ.

అంకెకాడు. వి. క్షేత్రశ్రేష్ఠః- ముఖ్యః.

అంకెగొను. సక. ఛద్(10 గ. ఛాదయతి-యితుం-ఛన్న) ఆవృ, సమావృ (5 గ. వృణోతి, 9 గ. వృణాతి, వరితుం-వృత), పిధా (3 గ. దధాతి-ధాతుం-హిత) అపతన్ (8 గ. తనోతి-తనితుం-తత)

అంకెన. వి. కశ్చిత్ ఫలవృక్షః.

అంకెము. 1. చూ. అంకవన్నియ 2. చూ. అంకియము.

అంకెవన్నియ. చూ. అంకవన్నియ.

అంకెవన్నె. చూ. పై.

అంగ. వి. విక్రమ, క్రమః, పదోఃఅన్తరం.

అంగజాల. వి. సౌవిదల్లః, కంచుకి (న్), అన్తర్వంశికః, అన్తఃపురవర్తి(న్).

అంగజాలుడు. వి. చూ. పై.

అంగడి. వి. 1. పణ్యవీథీ - వీథికా, పణ్యశాలా; విక్రయశాలా, ఆపణః, హట్టః, విపణిః (పుం) -ణీ (స్త్రీ), నిగమః, అవటఙ్కః, క్రయారోహ, పురతటీ, నిషద్యా, నిష్కుటం, షణ్గ్రంథిః (పు) పణ్యాజీవం- వకం. 2. కారుస్థానం; శిల్పస్థానమ్. 3 సభా; సదస్ (న), సమజ్యా, సమాజః, పరిషద్ (స్త్రీ) సమాగమః, సంసద్, గోష్ఠీ, సమూహః, మేలకః, మేలః, సన్నివేశః 4. గోష్ఠీస్థానమ్. 5. ధర్మసభా, రాజద్వారం, వ్యవహారమండపః, విచారస్థానం, ధర్మాధికరణం.

అంగద. వి. 1. చూ. 2 అంకపొంకములు.2. ఆధిః (పుం) వ్యథా, మనస్తాపః, విబాధా, యంత్రణం 3. ఉత్సాహః, ప్రావణ్యం,

ప్రవణతా, ప్రవృత్తిః, 4. మా. 2.అంకిలి 5. విప్లవః ఉపప్లవః, వ్యసనం, దౌర్గత్యం, 6. క్షుధా, క్షుత్ (ద్.స్త్రీ) బుభుక్షా, జిఘత్సా, అశనాయా-యితం అన్నాయియా, క్షారికా. 7. అవ్య. హా, హాన్త, కష్టం, అహహా, అహోబత, బత, ఆః, 8. దుఃఖం, అతిదుఃఖం, క్లేశః దుఃఖావస్థా, దుఃఖదుఃఖం, శోకః గాఢశోకః దైన్యం, విడమ్బనం-నా.

అంగదట్టము. వి. స్త్రీశాటకః, చండాతకః-కం, అర్ధోరుకం, చోటీ, చలనకం, స్త్రీకటివస్త్రం, స్త్రీజనభృతం, అధోవసనం, అన్తర్వాసస్(స), అంతరీయం, ఉపసంవ్యానం, పరిధానం.

అంగబిల్ల. వి. బాలికానాం కటౌ బద్ధం సౌవర్ణం రాజతం వా పత్రాద్యాకారం ఆభరణం.

అంగమచ్చము. మా. *అంకనము.*

అంగము. వి. 1. ప్రకారః, రీతిః(స్త్రీ) విధః, విధిః(పుం) రూపం, విధానం, భుతిః(స్త్రీ), ఆకారః, ఆకృతిః(స్త్రీ) మార్గః, క్రమః, పద్ధతిః(స్త్రీ) పరిపాటీ, వృత్తిః. 2. సౌందర్యం, చారుతా, శోభా, కాన్తిః(స్త్రీ), రూపం, లావణ్యం, శ్రీః, ఆభా, అభిఖ్యా, ద్యుతిః(స్త్రీ) ఛవిః (స్త్రీ), మంజిమా (న్. పుం); సుషమా.

అంగమొల. వి. నగ్నతా-త్వం, వివస్త్రత్వం, వస్త్రహీనతా; దిగంబరతా; అపరిచ్ఛదం; నగ్నావస్థా; నగ్నభావః.

అంగమొలవేల్పు. వి. శివః; శంభుః; శంకరః; సదాశివః; మహాదేవః; ఈశ్వరః; మహేశ్వరః; మహేశః; ఈశః; ఈశానః; నాథః; విశ్వేశ్వరః; సర్వేశ్వరః; హరః; కాలః; మహాకాలః; భవః; మృత్యుంజయః; భూతాత్మా(న్); భరుః; రుద్రః; భైరవః; నీలకంఠః; శితికంఠః; శ్రీకంఠః; నీలలోహితః; త్రిలోచనః; త్రినేత్రః; త్ర్యక్షః; విరూపాక్షః; చంద్రమౌళిః; చంద్రశేఖరః; వృషవాహనః; వృషధ్వజః; వృషాంకః; ధూర్జటిః; కపర్ది (న్); వ్యోమకేశః; త్రిశూలీ (న్); పినాకీ (న్); పశుపతిః; భూతేశః; భూతనాథః; గంగాధరః; కృత్తివాసాః (స్); అహిర్బుధ్నః; కపాలభృత్; అస్థిమాలీ; అస్థిధన్వా (న్); త్రిపురజిత్; త్రిపురాంతకః; స్థాణుః; పంచముఖః; స్మరహరః; భర్గః; గిరీశః; గిరిశః; క్రతుధ్వంసీ (న్); వహ్నిరేతాః (స్); కృశానురేతాః; పురారిః; అంధకరిపుః; ఖండపరశుః; ఖండపర్శుః; ఖట్వాంగభృత్; పాశీ; హేమకేశః; దిగ్వాసాః; (స్); పాంశుచందనః; వామదేవః; దుర్గాపతిః; పార్వతీపతిః; ఉమాపతిః; భవానీపతిః; ప్రమథాధిపః అర్ధనారీశః; హరిప్రియః; చండః, క్రోధః; భీషణః; సంహారః; వహ్నిలోచనః.

అంగరక. వి. కంచుకః; కంచులికా, నిచోలః-లకః; చోలః-లకః; నిచులః, అంగికా; కూర్పాసకః.

అంగరేకు. వి. అంగరక్షాకంచుకః. మా. పై.

అంగరొల్లెలు. వి. బవ. భక్ష్యవిశేషః; (పూపః, అపూపః, పిష్టకః, పోలికా, కరంభః ఇత్యాది)

అంగలారుచు. *అక.* 1. శుచ్ (2*గ.* శోచతి-చితుం-చిత) శోకార్తిభూ; ఖిద్ (4*గ.* ఖిద్యతే-ఖేత్తుం - ఖిన్న) దుఃఖ (నామ దుఃఖాయతే లేక దుఃఖీయతే) తప్ (*కర్మణి.* తప్యతే) పరితప్, ఉద్విజ్ (6*గ.* ఉద్విజతే-జితుం-గ్న) వ్యథ్(1*గ.* వ్యథతే-థితుం-థిత) క్లిశ్ (4*గ.* క్లిశ్యతే-శి-క్లేశితుం-క్లిష్ట) దు (4*గ.* దూయతే-

5గ. దునోతి-దోతుం-దూన); దుర్మనస్ (నామ. దుర్మనాయతే) ఉన్మనస్; కృచ్ఛ్రీ (నామ. కృచ్ఛ్రీయతే) 2. భీత్యాక్రంద్ (1గ. క్రందతి-దితుం-దిత).

అంగలారుపు. చూ. 2. *అంగద*. చూ. 8. *అంగద*

అంగవించు. 1. అక. యత్. (1గ. యతతే-తితుం-యతిత); యత్నం కృ; చేష్ట్ (1గ. చేష్టతే-ష్టితుం-ష్టిత; ఉద్యమ్ (1గ యచ్ఛతి-యంతుం-యత); ఉపక్రమ్ (1గ. క్రామతి-క్రమతే. 4గ. క్రామ్యతి క్రమితుం-క్రాంత); ఘట్ (1గ. ఘటతే-ఘటితుం-ఘటిత); 2సక. అతిక్రమ్, అధిక్రమ్; అతీ (2గ. అత్యేతి-తుం-తీత); అతిశీ (2గ. శేతే-శయితుం-శయిత); తౄ (1గ. తరతి-రితుం-రీతుం తీర్ణ)

అంగళ. వి. చత్వరం; అంగనం; ప్రాంగణం; చతుశ్శాలం-లా, నికర్షణః, ప్రకోష్ఠః

అంగళ్లవాడ. వి. చత్వరం, చతుష్పథం; క్రయవిక్రయచత్వరం; పణాయాచత్వరం; పణాయా; పణాయాస్థానం; చూ. 1 *అంగడి*.

అంగి. చూ. *అంగరక*.

అంగిటిముల్లు. వి. గళరోగః; అధిమాంసకః; ఘటసర్పః; గండమాలా, కంఠరోగః.

అంగిలి. వి. గలాంతర్భాగః; అంతర్గలం.

అంగిలిగుంట. వి. గలగర్తః; కంఠగర్తః.

అంగీ. చూ. *అంగరక*.

అంగు. చూ. *అంగము*.

అంగుటము. వి. అంగుష్ఠః; అంగులః; వృద్ధాంగులిః (స్త్రీ).

అంగుడుదుడిపి. వి. కర్ణేజపః; కర్ణజపః; ఉపజాపకః; పిశునః; భేదజనకః.

అంగుడుదుడుపు. చూ. *పై*.

అంగురియకము. అంగులీయకం; అంగురియకం; అంగుళీయః-యం, అంగులీకః-కం; ఊర్మికా; కరారోటః; జాలకః.

అంగూరు. ద్రాక్షా; ద్రాక్షాలతా; గుచ్ఛఫలా; ద్రాక్షావ్రతతీ.

అంచ. వి. 1. రాజహంసః; హంసః; మృదుగమనా. 2. వి. సమీపం-నికటం; అన్తికం; ఉపాన్తం అభితః (అవ్య); ఆరాత్ (అవ్య); సన్నికృష్టం; నికషా (అవ్య); అవిదూరం (అవ్య); సన్నిధిః (స్త్రీ); సకాశః; పార్శ్వం.

అంచతత్తడి చెలియ. వి. సరస్వతీ; వాణీ; వాగ్దేవీ; వాగీశ్వరీ; వాక్ (చ్ స్త్రీ); బ్రాహ్మీ; బ్రహ్మకన్యకా; వాఙ్మయీ; భారతీ; శారదా; వాగ్విలాసినీ; వాగ్వల్లీ; వాగ్వల్లరీ; అపితా.

అంచన. వి. విగణనం-నా; పరిసంఖ్యానం, గణనా; మూల్యనిరూపణం; అర్ఘవిజ్ఞప్తిః; అనుమానం.

అంచనదారుఁడు. వి. గణకః; గుణకారః; సంఖ్యాతా. (తృ.పుం.), మూల్యనిరూపకః.

అంచపదము. వి. హంసపాదః (+ ఇతి చిహ్నం).

అంచయాన. వి. హంసయానా; హంసగమనా.

అంచయేనుఁగుమావంతు. వి. కామః; కామదేవః; శృంగారయోనిః; కమనః; మన్మథః; మదనః; దర్పకః; కందర్పః; మనసిజః; చిత్తజన్మా(న్) మనోజన్మా (న్); చిత్తభూః; చేతోభూః, మనోభవః; మనసిశయః; మనోయోనిః; అనన్యజః; ఆత్మభూః; ఆత్మయోనిః; ప్రద్యుమ్నః; లక్ష్మీపుత్రః; మాయీ (న్) మాయాసుతః; అనంగః; మకరకేతుః; మీనకేతనః; మకరధ్వజః; ఝషకేతనః; పుష్పధనుః (స్); పుష్పధన్వా(న్); పుష్పశరః; పుష్పాస్త్రః; పంచబాణః; సుందరః, మారః; శంబరారిః; రతిపతిః.

అంచరవుతు. వి. బ్రహ్మ (న్); వేధాః(స్) విధిః; విరించిః; ద్రుహిణః; స్రష్టా(ష్టృ) విశ్వసృక్-ట్(జ్) నాభిజః; అబ్జయోనిః; పద్మభూః; పద్మాసనః; కమలాసనః; స్వయంభూః; ఆత్మభూః; హిరణ్యగర్భః; సురజ్యేష్ఠః; చతుర్ముఖః; చతురాననః; పితామహః; ప్రజాపతిః; లోకేశః; ధాతా (తృ) విధాతా(తృ) పరమేష్ఠః-ష్ఠి(న్) హంసవాహనః;.

అంచల చూ. *అంక.*

అంచలము. చూ. 2. *అంకపొంకములు.*

అంచలవిడిది. వి. స్వర్ణదీ; సురనదీ; సురనిమ్నగా; స్వరాపగా; స్వర్గగా; స్వర్వాపీ; స్వాపగా; సిద్ధాపగా; త్రిపథగా; త్రిస్రోతాః(స్); విష్ణుపదీ; గంగా, గంగాకా; గంగికా; భవాయనా; జాహ్నవీ; జహ్నుసుతా; భాగీరథీ.

అంచించు. సక. విగణ్ (10 గ. గణయతి-యితుం-గణిత) పరిగణ్; సంఖ్యా (2గ. ఖ్యాతి-ఖ్యాతుం-ఖ్యాత) కల్ (10 గ. కలయతి-లయితుం-లిత) అర్ఘం-మూల్యం-సంఖ్యా-నిర్ణీ (1గ. నయతి-నేతుం-నీత) నిరూప్ (10 గ. రూపయతి-యితుం-పిత) విభూ(ప్రే.భావయతి).

అంచియ. వి. అయానం; పథి(థి) మధ్యే స్థితిః; స్థానం; ఆసనం; విశ్రామః; యానవిరతిః; విరామః; అవరతిః(స్త్రీ) స్తంభః, యతిః(స్త్రీ).

అంచు. 1 వి. అంచలః-లం; 2. చూ. 1. అంగము. 3. చూ. 2. అంచ. 4. అంతః-తం; పర్యంతః; ప్రాంతః; సమన్తః; పారః-రం; అగ్రం; ముఖం; అణిః(పుం) శిఖరం; అగ్రభాగః; 5. అరం; ఆరా, చక్రసక్థి (న) 6. సక. అజ్ఞా(ప్రే. జ్ఞాపయతి-జ్ఞపయతి - యితుం-ప్త); ప్రేర్ (10 గ. ప్రేరయతి-యితుం-రిత). 7. ప్రేష్ (ప్రే. ప్రేషయతి); ప్రహి (5 గ. హిణోతి-హేతుం-హిత); ప్రాప్ (ప్రే. ప్రాపయతి); నుద్ (6 గ. నుదతి-నోత్తుం-నున్న); ప్రయుజ్ (ప్రే-యోజయతి) ప్రస్థా (ప్రే. స్థాపయతి); ప్రయా (ప్రే. యాపయతి).

అంచులవాఁడు. వి. చిత్రకరః-కారః; చిత్రలేఖకః; చిత్రకః; చిత్రకర్మవిద్; రంగాజీవః-వీ(న్) రంజకః; వర్ణీ(న్) వర్ణచారకః; వర్ణాటః; లేఖకః; ఆలేఖకః; ఆలేఖ్యకృత్; పటకారః; తౌలికః; తౌలికికః;

అంచులు. వి.(బవ.) స్తనాగ్రం; స్తనముఖః-ఖం; స్తనశిఖా; కుచాగ్రం; చూచుకః-కం; స్తనవృంతః; తం; పిప్పలకం; నర్మరః; వృంతం; పురశ్ఛదౌ (ద్వివ.).

అంచె. చూ. అంచియ.

అంచెలు. పంక్తిః(స్త్రీ). శ్రేణిః-ణీ-(స్త్రీ); రాజిః-జీ(స్త్రీ); ఆవలిః-లీ(స్త్రీ) వర్తిః-తీ(స్త్రీ); రాజికా; తతిః(స్త్రీ); వీథిః-థీ (స్త్రీ); ఆలిః-లీ(స్త్రీ); పాలిః-లీ(స్త్రీ); ధారణీ; రేఖా; సరణిః-ణీ(స్త్రీ) మాలా, వింజోలిః-లీ(స్త్రీ).

అంజ. వి. 1. పాదః; పదం; చరణం-ణః; అంఘ్రిః; అధమాంగం; లంజః. 2. చూ. 2. అచ్చ.

అంజనకాఁడు. వి. మాంత్రికః; అభిచారవిద్; పిశాచవిద్యాజ్ఞః; ఇంద్రజాలికః; ఐంద్రజాలికః; కుహకః; కుహకకారః.

అంజమెడపట్టు. వి. మల్లబంధవిశేషః.

అంజలి. వి. అంజలిః (పుం).అంజలిపుటః-టం.

అంజలికి. చూ. పై.

అంజలిగుంజలి.విశ. వ్యథితః-తా-తం ఉద్విగ్నః,వ్యాకులీకృతః;ఆకులః;క్షుబ్ధః; అనిర్వృతః;పరిక్లిష్టః; విధురః; ఉద్భ్రాంతః; మోహితః; జాతశుక్-క్-క్.

అంజాయించు. అక్రి. శంక్ (1 గ. శంకతే-కితుం-కిత) ఆశంక్; సందిహ్ (2 గ.దేగ్ధి-గ్ధుం-దిగ్ధ) వికల్ప్(1. గ. కల్పతే-ల్పితుం-ల్పిత-10. గం. కల్పయతి-యితుం); సంశీ (2. గ. శేతే-శయితుం-శయిత) సందేహం కృ.

అంజి. వి. బాలికా క్రీడా విశేషః.

అంజిక. వి. భయం; భీతిః(స్త్రీ); భీరుతా; త్రాసః; సంత్రాసః; సాధ్వసం; శంకా; ఆశంకా; దరః-రం; భీష్మం; భీషణం. భీః(స్త్రీ).

అంజు. అక. భీ (3. గ. బిభేతి-భేతుం-భీత) విభీ; త్రస్ (4 గ. త్రస్యతి-త్రసితుం-త్రస్త) ఉద్విజ్ (6 గ. విజతే-జితుం-జిత) వ్యథ్ (1 గ. వ్యథతే-థితుం-థిత) శంక్ (1.గ. శంకతే-కితుం-కిత)

అంజూరు. వి. ఉదుంబరః, ఉడుంబరః.

అంజె. మా. 1. అంజి.

అంట. వి. 1. త్వక్ (చ్ స్త్రీ); త్వచా; త్వచం; చర్మ (న. న్); రోమభూమిః; దేహావరణం; మాంసహాసా; శిపిః(స్త్రీ) వేధనీ, నటపర్ణం; సావర్ణలక్ష్యం; (వ్యాఘ్రాదేః) చర్మ(న్); కృత్తిః; దూతిః; అజినం; (సర్పస్య, కంచుకః, నిర్మోకః); (వృక్షాదేః) త్వక్; వల్కలంః-లం; శల్కలం; శకలం; ఛల్లీ. 2. పత్ర పాత్రం; పర్ణ భాజనం. 3. ఉక్తిః(స్త్రీ); వాక్యం; ఉక్తం; వచనం; వాక్(చ్)(స్త్రీ); భాషణం; భాషితం; లపితం; భణితం; వచస్ (న) అభిధా; అభిధానం; ఆఖ్యానం; కథనం; వాదః; ప్రవాదః ప్రవచనం. 4. మా. 1. అడ.

అంటగు. అక. ఋతుమతీ భూ; పుష్పవతీ భూ; రజస్వలా భూ.

అంటని జేజే. వి. అగ్నిః; వహ్నిః; అనలః; పావకః; పావనః; జ్వలనః; దహనః; తేజస్ (న) కృష్ణవర్త్మ (న్) కృశానుః; హుతభుక్ (జ్) హవిరశనః; హుతాశః; హుతాశనః; హవిర్భుక్; హవ్యవాహనః; హవ్యాశనః; తనూనపాత్ (ద్) ఆశ్రయాశః; ఆశ్రయభుక్(జ్) బర్హిః(స్) దమునాః (స్) శుష్మ (న్) ఘాసిః; దావః; పచనః; పాచనః; పాచకః; జుహువాన్(త్) వాశిః; శిఖి(న్) అర్చిష్మాన్;(త్); ప్రభాకరః;ఛిదిరః; శుంధ్యుః; జగనుః; జాగృవిః; అపాంపిత్తః; అప్పిత్తం; జలపిత్తః; హిమారాతిః; వాయుసఖః - ఖా; పుత్కరః; శుక్రః; ఆశరః; శుచిః; సమిధః; వైశ్వానరః; వీతిహోత్రః; అగ్నిహోత్రః; ధనంజయః; కృపీటయోనిః; జాతవేదాః(స్); శోచిష్కేశః; ఉషర్బుధః; బృహద్భానుః; రోహితాశ్వః; ఆశుశుక్షణిః, చిత్రభానుః; హిరణ్యరేతాః(స్); జ్వాలాజిహ్వః; సప్తార్చిః(స్); విభావసుః; వృషాకపిః; స్వాహాపతిః.స్వాహాప్రియః; స్వాహాభుక్(జ్).

అంటలు. వి. (బహు) సంఘః; సమూహః; సంఘాతః; సముదాయః; సమవాయః; సంచయః; గణః; గుల్మః; గుచ్ఛః;-చ్ఛకః, గుత్సః; స్తబకః, ఓఘః; వృందం.

అంటసిల్లు అ.క. అధిగమ్(1గ. గచ్ఛతి-గంతుం-గత) అభిగమ్; ఉపగమ్; యా (2.గ. యాతి-యాతుం-యాత) అభి-; యా; ఆయా; ఉపయా; ఉపస్థా (1గ. తిష్ఠతి-స్థాతుం-స్థిత) అభివృత్ (1గ. వర్తతే-వర్తితుం-వృత్త) ఆ+ఇ;-(ఏతి ఏతుం-ఇత) ఉపసృప్ (1గ. సర్పతి సర్ప్తుం; సృప్త)అభిపద్ (4గ. పద్యతే-పత్తుం-పన్న).

అంటాకు. వి. 1. కదలీపత్రం;రంభాపత్రం; మోచాపత్రం. 2. ఉచ్ఛిష్ట పత్రం;

అంటి. వి. కదలీ-లః; కదలకః; రంభా; తృణసారా; గుచ్ఛఫలా; తత్వపత్రీ; మోచా; మోచకః; అంశుమత్ఫలా; కాష్ఠీలా; వారణబుషా; వారణబుసా. వారణవల్లభా; వారబుషా.

అంటించు. సక. 1. దంశ్ (1 గ. దశతి-దష్టుం; దష్ట) (వృశ్చికాదివిషయే) 2. ఉదపేషేణలిప్ (6 గ. లింపతి - లేప్తుం, లిప్త) సంయుజ్ (ప్రే. యోజయతి).

అంటిగది. వి. అసతీ; అసాధ్వీ; బంధకీ; పుంశ్చలీ; అవినీతా; అభిసారికా; ధృష్టా; ధర్షిణీ; వ్యభిచారిణీ; కులటా; కులపాంసులా; కామగా; ఇత్వరీ; స్వైరిణీ; పాంశులా; పాంసులా.

అంటిన. వి. 1. కాశాదిః తృణవిశేషః; 2. సంయోగః; సంప్రయోగః, యోగః; సంగః; సంగమః; సంగతం; సమాసక్తిః (స్త్రీ.) ప్రసక్తిః; (స్త్రీ) సమాసజ్జనం; అనుషంగః; సంసర్గః; సంధిః (పుం.)

అంటు. 1. ప్రీతిః (స్త్రీ); ప్రేమ (న్.న); అనురాగః; అనురక్తిః (స్త్రీ); ప్రణయః; వాత్సల్యం; రాగః, హార్దం; రతిః; ప్రేమభావః; ప్రీతిభావః;. 2. మిత్రం (న), సుహృద్; సఖా (పుం); బన్ధుః; వయస్యః; స్నిగ్ధః; స్నేహీ(న్) బాంధవః, సహాయః; అనురాగీ(న్) ప్రణయీ (న్); సుహృత్తమః; హితః; ప్రియకృత్; సజూః(స్) కేలికరః; సంగీ(న్) ఆర్యః; సవయాః (స్) 3. మిత్రత్వం-తా; మైత్ర్యం; మైత్రీ, సౌహృద్యం; సౌహార్దం; సుహృత్తా, సఖ్యం; సాఖ్యం; సఖిత్వం; బంధుతా; స్నేహః; ప్రణయః; ప్రీతిః (స్త్రీ) ప్రేమ (న్.న) ప్రియతా; సాహాయ్యం; అనురాగః; సాప్తపదీనం, 4. స్పర్శః; స్పృష్టిః, స్పర్శనం; సంపర్కః; సంసర్గః; 5. అస్పృశ్యస్పర్శః- స్పృష్టిః-సంపర్కః-సంసర్గః. 6. సంగమః; సమాగమః; సంగః; సంగతిః (స్త్రీ); సంగతం; మిలనం; మేలనం; సమ్మిలనం; సయోగః; యోగః, 7. ఋతుప్రవాహః; ఋతుస్రావః. 8. అశుద్ధిః (స్త్రీ); అశుచిత్వం-తా; అశుచిః (స్త్రీ); అశౌచం; ఆశౌచం; అపవిత్రత్వం; అపూతతా. 9. భిన్నవృక్షతాం వేతుం. వృక్షాదాకృష్య భూమౌ నిక్షిప్తా శాఖా, ఏకవృక్షశాఖాయాం నివేశితా అన్యవృక్షశాఖా వా 10. తథాసంపాదితో వృక్షః. 11. సక. ఆప్ (5 గ. ఆప్నోతి-ప్తుం-ప్త); ప్రాప్; లభ్ (గ. లభతే- లబ్ధుం-లబ్ధ) అర్జ్(1. గ. అర్జతి- ర్జితుం-ర్జిత.) (10 గ. అర్జయతి-యితుం) ఆసద్ (10 గ. సాదయతి-యితుం-సాదిత) అధిగమ్. (1 గ. గచ్ఛతి - గన్తుం-గత) ప్రతిపద్ (4 గ. పద్యతే-పత్తుం-పన్న) అశ్(5గ. అశ్నుతే-అశితుం-అశిత) సమాగమ్; మిల్ (6గ. మిలతి-మేలితుం-మిలిత) 12. సక. స్పృశ్ (6గ. స్పృశతి-స్ప్రష్టుం-స్పృష్ట) స్పర్శంకృ; పరామృశ్ 6 గ. మృశతి-మ్రష్టుం-మృష్ట) ఆలభ్ (1 గ. లభతే-లబ్ధుం-లబ్ధ). 13. లిప్ (6 గ. లింపతి-తే-లేప్తుం-లిప్త) అనులిప్; ఆలిప్; అంజ్ (7 గ. అనక్తి-అంక్తుం-అక్త) సమాలభ్ (1గ. లభతే-లబ్ధుం-లబ్ధ).

అంటుకత్తియ. వి. ప్రియా; దయితా; ఇష్టతమా; వల్లభా; ప్రేయసీ; ప్రణయినీ.

అంటుకత్తె. చూ. పై.

అంటుకాడు. చూ. 2 అంటు.

అంటుకొనిపోవు. సక. చూ. 4 అంటించు.

అంటుగాడు. వి. జారః; ఉపపతిః; పాపపతిః; రమణః, విటః; చేటః.

అంటుజోడు. వి. కర్ణభూషా విశేషః; కుడంలం; కర్ణికా; అవతంసః; కర్ణాలంకారః; కర్ణాలంకృతిః (స్త్రీ). కర్ణాభ

రణం; కర్ణవేష్టనం; కర్ణవేష్టకం; కర్ణాందుః (స్త్రీ); తుష్టుః (పుం) ఇత్యాదయః సామాన్యతః కర్ణభూషావాచకాః.

అంటునూనియ. వి. అభ్యంగతైలమ్; అంభ్యంజనతైలం; స్నేహః; లేపః; లేపనం; మర్దనతైలమ్.

అంటునూనె. చూ. పై.

అంటుపడు. అక. అపవిత్రీ భూ; అశుచీభూ అమేధ్యీభూ; మలినీభూ.

అంటుపూస. వి. శుక్తికాలగ్నం మౌక్తికం-శుక్తిజం, -శాక్తేయం, -శుక్తిబీజం, -ముత్యాం.

అంటుపేను. వి. యూక(కా) విశేషః.

అంటుపోగులు. వి. (బవ) పురుషకర్ణభూషావిశేషః, చూ. అంటుపోడు.

అంటుప్పు. వి. బిడం; బిడలవణం,

అంటుమెడ. వి. భుగ్నః కంఠః; ప్రహ్వః కంఠః; అతిహ్రస్వః కంఠః.

అంటురాయి. లోహచుంబకః; లోహకాంతః -తం; అయస్కాంతః; చుంబకః; చుంబక ప్రస్తరః; చుంబకమణిః(పుం); అయస్కాంతమణిః(పు); అయస్కాంతమణిశలాకా, ఆకర్షః; ఆకర్షకః; ఆకర్షకమణిః; వైక్రాంతః; లోహాకర్షక ప్రస్తరః.

అంటులు. వి.1 శర్పటః; కంథా; 2. వలిః-లీ; చర్మరేఖా; త్వగ్రేఖా; చర్మతరంగః; ఊర్మిః (పుం. స్త్రీ); భంగః; చర్మభంగః.

అంట్రింత. వి. తృణ విశేషః.

అంట్లు. వి. 1. అమృష్టాని పాకపాత్రాణి; 2. బవ. చూ. అంటుపేను.

అండ. వి. 1. ఆలంబనం; అవలంబనం; ఆధారః; ఉపస్తంభః; అవష్టంభః, సంస్తంభః; ఉపఘ్నః; ఆశ్రయః; ఉపలక్ష్యః; 2. చూ. 2. అంచ. 3. పశ్చాద్భాగః; పాశ్చాత్యభాగః; పశ్చిమభాగః; పార్ష్ణిః; (పుం); పృష్ఠం.

అండగొట్టు. అక. విలంబ్ (1 గ. లంబతే-లంబితుం - బిత; ప్రే.లంబయతి) - చిర (నామ. చిరయతి - యితుం).

అండగొను. 1. అక చూ. పై.; 2. సక. అవలంబ్ (1 గ. లంబతే-బితుం-బిత); సమాలంబ్; ఆశ్రి (1 గ. శ్రయతి-తే-యితుం-శ్రిత) సంశ్రి; సమాశ్రి ఉపాశ్రి; ఉపజీవ్ (1 గ. జీవతి-వితుం-విత) అనుజీవ్.

అండా. బృహద్ భాజనం-భాండం-పాత్రం; కటాహః; పిఠరః; స్థాలీ; కందుః - దూః (స్త్రీ); స్వేదనీ-నికా.

అండి (అండీ). చూ. అండా.

అండియ. జలాద్యవక్షేపణ నాడిః-డీ(స్త్రీ); జలావక్షేపణీ; జలప్రక్షేపణీ; జలోద్వమననాడిః-డీ-లిః.

అండియము. చూ. అందియము.

అండె. చూ. అండియ.

అండెము. చూ. అందియము.

అంత. సర్వ. 1. సర్వః-ర్వా-ర్వం; విశ్వః; కృత్స్నః; నిఖిలః; అఖిలః; సమస్తః; సకలః; 2. తావత్ (అవ్య) తావాన్-వతీ-వత్ (త్); 3. అతః (అవ్య) అనేనాశయేన; 4. తావత్; తావత్ప్రమాణం; తావన్మాత్రం.

అంతన్. (అవ్య) అథ(అవ్య); తతః (అవ్య) తతః పరం (అవ్య); పశ్చాత్ (అవ్య); పరస్తాత్ (అవ్య); ఉత్తరత్ర (అవ్య); ఉత్తరతః (అవ్య).

అంతంతన్. (అవ్య); కించిద్దూరే; నాతిదూరే; తత్రతత్ర (అవ్య).

అంతకము. వి. సాకల్యం; సముదాయః; సమష్టిః (స్త్రీ); సమాసః; సామగ్ర్యం; ఐక్యం; పరాయణం; కార్త్స్న్యం; సమామ్నాయః.

అంతటన్. (అవ్య.) చూ. అంతన్.

అంతటికిన్. (అవ్య.) సర్వః - ర్వా - ర్వం; విశ్వః; కృత్స్నః, నిఖిలః; అఖిలం; సమస్తః; సకలః.

అంతరదామర. వి. శైవాలవిశేషః.

అంతరపల్లటి. వి. పారావతభేదః.

అంతరువు. వి. 1. భేదః; భిదా; విశేషః; విశిష్టతా; వైశిష్ట్యం; అంతరం; భిన్నతా; పృథక్త్వం; పార్థక్యం; తారతమ్యం; వైషమ్యం. 2. వివిక్తం స్థానం; విజనం స్థానం; నిర్జనం - నిభృతం-స్థానం; నిశ్శలాకం స్థానం.

అంతల పొంతలవారు. (బవ.) దూరసంబంధినః (న్); పరంపరాసంబంధినః (న్).

అంతవట్టు. 1. చూ. 1. అంతః 2. తావదేవ; తావన్మాత్రం.

అంతస్తు. చూ. 2. అంతరువు, 2. చూ. 2. అంకణము. 3. భూమిః; కోష్ఠః; మంచః; (మేడ రెండవ 'అంతస్తు' - ప్రాసాదస్య ద్వితీయా భూమిః;' ఇత్యాదిః).

అంతికలు. వి. (బవ.) కటః; కిలింజకః; పాదపాశీ, ఆస్తరణం; తృణపూలీ; తలాచీ; వటురః; వానం; చంచా.

అంతిపురము. వి. అంతఃపురం; అవరోధః; అవరోధనం; అవరోధ గృహం; అవరోధాయనం; స్త్రీ గృహం; స్త్ర్యగారం; శుద్ధాన్తః; భోగ గృహం; భోగావాసః; కలత్రావాసః; సువిదల్లం.

అంతిపురి. చూ. *అంతిపురము.*

అంతియ. చూ. 2. *అంతవట్టు.*

అంతు. చూ. *అంతకము.*

అంతె (అంతే). చూ. 2. అంతవట్టు.

అందందన్. (అవ్య.) పునః (అవ్య); పునరపి; భూయస్ (అవ్య.); ముహుః (అవ్య); ముహుర్ముహుః; భూయోభూయః; పునః పునః; అసకృత్ (అవ్య); వారం వారం (అవ్య).

అందన్. తత్ర (అవ్య.); తత్స్థానే; తస్మిన్ స్థానే; తస్మిన్ దేశే.

అందంబు గూడుకొను. అక. సంయుజ్ (కర్మ.యుజ్యతే) సంధా (కర్మ.-ధీయతే) సంశ్లిష్ (కర్మ. శ్లిష్యతే); సంగమ్ (1 గ. గచ్ఛతి-గంతుం-గత) సమే (2 గ. సమైతి - తుం - ఇత) సంమిల్ (6 గ. మిలతి-మేలితుం-మిలిత).

అందకత్తియ. (అందకత్తె) విశే. సుందరీ; రూపవతీ; ప్రమదా; మనోరమా; కాంతా; సుభగా; నితంబినీ; వామలోచనా; వరారోహా; వరవర్ణినీ; మత్తకాశినీ.

అందగాఁడు. విశే. సుందరః; రూపవాన్ (న్); సురూపః; సుముఖః; రుచిరః.

అందగించు. (అక) సుందరీభూ; రుచిరీభూ; రాజ్ (1 గ. రాజతే - జితుం - జిత) చకాస్ (2 గ. చకాస్తి - సితుం - సిత) భా (2 గ. భాతి-భాతుం-భాత).

అందగింపు. చూ. 2. *అంగము.*

అందదుకు. విశే. 1. బహుసంధాన వస్త్రయుక్తః-క్తా-క్తం; 2. అసమాప్తః-ప్తా-ప్తం; అసంపూర్ణః; అనిష్పన్నః; అసమగ్రః; అపర్యాప్తః; వికలః; న్యూనః.

అందనుకన్. (అవ్య.) తావత్ (అవ్య.) తావత్ పర్యంతం; తదానీం యావత్; తత్కాలం యావత్; తత్కాలపర్యంతం.

అందపడు. అక. చూ. *అందగించు.*

అందము. వి. చూ. 2. *అంగము.*

అందరు. సర్వ. బ. సర్వే; సమే. 2. తావన్తః(త్); తావత్సంఖ్యాకాః.

అందలము. వి. శిబికా; డయనం; డలకం; యాప్యయానం; నరయానం; ప్రవహణం; ఇత్యాః; శిరస్కా.

అందలములు. వి. బ. బాలక్రీడా విశేషాః.

అందాకన్. (అవ్య.) చూ. *అందనుకన్.*

అందిక. చూ. 2. *అంచ.*

అందికోలు. చూ. 2. అంచ.

అంది పొందినట్టివారు. చూ. అంతల పొంతలవారు.

అంది పొందువారలు. చూ. అంతల పొంతలవారు.

అందియ. వి. నూపురః; పాదాంగదం; మంజీరం; పాదకటకః.

అందు. సక. 1. చూ. 11. అంటు. 2. గ్రహ్ (9 గ. గృహ్ణాతి-హ్ణీతే-గ్రహీతుం-గృహీత) ఆదా (3 గ. దదాతి-దత్తే-దాతుం-దత్త) లభ్ (1 గ. లభతే-లబ్ధుం-లబ్ధ) ధా (3 గ. ధత్తే-ధాతుం-హిత) ప్రతీష్ (6 గ. ఇచ్ఛతి-ఏషితుం-ఇష్ట) హృ (1 గ. హరతి-హర్తుం-హృత) ధృ (1 గ. ధరతి-ధర్తుం-ధృత) స్వీకృ (8 గ. కరోతి-కురుతే-కర్తుం-కృత) సంగ్రహ్; ప్రతిగ్రహ్.

అందున్. అవ్య. చూ. అందన్.

అందుకొను. సక. చూ. 2. అందు.

అందుకోలు. వి. 1. గ్రహణం; గ్రహః; గ్రాహః; ప్రతి గ్రహణం; ప్రతి గ్రాహః; ఆదానం; ఉపాదానం; స్వీకరణం; స్వీకారః; 2. అతిసామీప్యం; అతినైకట్యం; అత్యాసన్నతా-త్వం; అతి సన్నికృష్టతా-త్వం; అతిసన్నికర్షః; ఆనంతర్యం; అనంతరతా.

అందుగు. వి. హ్రాదినీవృక్షః, శల్లకీతరుః.

అందుపాటు. చూ. 2. అంచ.

అందుబడి. విశే. 1. ప్రాప్తః-ప్తా-ప్తం; అవాప్తః; లబ్ధః; అధిగతః; ఆసాదితః; ఆపన్నః; ప్రపన్నః. 2. చూ. 2. అంచ.

అందులకున్. అవ్య. 1. తత్ర; తత్స్థానే; తస్మిన్‌స్థానే. 2. తదర్థం; తదర్థే.

అందువు. చూ. అందుగు.

అందె. చూ. అందియ.

అందెబందెలు. వి. బ. వ్యామోహః, అస్తవ్యస్తతా; వ్యాకులతా; వ్యస్తతా.

అందొలు. చూ. అందలు.

అంప. వి. శరః; బాణః; ఇషుః (పుం.); సాయకః; కాండం; శల్యం; విపాఠః; విశిఖః; పృషత్కః; పత్రీ(న్); భల్లః; నారాచః; ప్రక్ష్వేడనః; అజిహ్మగః; ఖగః; ఆశుగః; మార్గణః; కలంబః; రోపః.

అంపకము. వి. ప్రేరణం-ణా; ప్రేషణం, ప్రేషః; ప్రస్థాపనం; ప్రయాపణం; క్షేపణం.

అంపకాడు. విశే. 1. ధనుర్ధరః; ధన్వీ-(న్); ధన్వా(న్) ధనుష్మాన్ (త్); ధానుష్కః; ధనుర్ధారీ (న్); ఇష్వాసః; ఇషుధరః; కాండీరః; నిషంగీ(న్); అస్త్రీ (న్). 2. లక్ష్యవేధీ (న్); లక్ష్యభేదీ (న్); లబ్ధలక్ష్యః; సుసంధానీ (న్); సుప్రయోగబాణః; సుప్రయోగ విశిఖః; శరాభ్యాసకుశలః; ధనుర్విత్ (ద్); 14. ఆయుధవిద్(ద్).

అంపకోల. 1. చూ. అంప.

అంపగరి. వి. శరపక్షః; శరపుంఖా, పుంఖః; పత్రం; వాజః; మణికాచః.

అంపఱ. 1. చూ. అంప. 2. శరసమూహః; బాణసంఘాతః.

అంపాచారము. వి. స్రవః; స్రవణం; ప్రవాహః; స్రోతః (న.స్) ప్రస్రవః; ప్రస్రవణం; ప్రస్రావః; స్రావః; సంసృతిః (స్త్రీ); ప్రవృత్తిః; జలవాహనం; స్యందః; స్యందనం; నిస్యందః; అభిష్యందః; గలనం; గాలః; క్షరణం; ఉదక ప్రవాహః; ధారః-రా; ఓఘః.

అంపించు. సక. చూ. 6. అంచు.

అంపియ. జీర్ణవస్త్రం; జర్జరవస్త్రం; ఛిన్నవస్త్రం; భిక్షుసంఘాటీ (న్); కర్పటః; చీరః; చీవరం; కంథా.

అంపు. 1. వి. ఉత్సవ విశేషః; 2. సక. చూ. 6. అంప.

అంపుదోడు. విణ. పథికసహాయః; పాంథసహాయః; గంతుః; సాహాయ్యార్థం ప్రేష్యమాణః.

అంపె. చూ. అంపియ.

అంబకళము. వి. జూషం, యూషః-షం; జుష్కకః; మంథః; చూర్ణ ధాన్యమంథః.

అంబటి కోరిగాడు. వి. పక్షి విశేషః.

అంబరు. వి. సుగంధిద్రవ్యం.

అంబలము. వి. కోలాహలః; కలకలః; తుములం; హాహాకారః; హలహలాశబ్దః; జనరవః; రాసః; డమరః; డామరః; కలహః; సంభ్రమః.

అంబలి. చూ. *అంబకళము.*

అంబిస్తు. విణ. సరలః-లా-లం; దక్షిణః; న్యాయవర్తి(న్)-ర్తినీ-ర్తి; ఋజుః-జుః-జుః సచ్చరిత్రః; అజిహ్మః; అకుటిలః; అశఠః; అమాయః; అమాయికః-కీ-కం; అకపటః; నిష్కపటః; నిర్వ్యాజః; నిర్వ్యలీకః; అవక్రః; ధార్మికః-కీ-కం; దంభరహితః; ధర్మకారీ(న్) సాధుః-ధుః-ధ్వీ-ధు; సత్యశీలః; సత్యవృత్తః; భద్రః.

అంబారము. వి. ధాన్యరాశిః (పుం) - శీ (స్త్రీ.).

అంబారి. వి. గజపృష్ఠాసనం-పృష్ఠాస్తరణం-పృష్ఠపీఠః-ఠం.

అంబారు. చూ. *అంబారము.*

అంబారుపిడుజు. వి. పశుయూకః, లోమకీటః.

అంబాళము. వి. ఆమ్రాతః; ఆమ్రాతకః.

అంబు. 1. చూ. అంప. 2. వైణవస్య ఆయసస్నాధన విశేషః.

అంబుపక్కెర. వి. మత్స్య విశేషః.

అంబులపొది. వి. తూణః - ణా-ణీ - ణీరః; శరధిః(పుం) ఇషుధిః(పుం) శరాశ్రయః; వాణాశ్రయః; నిషంగః; అపాసంగః; ఉపాసంగః; తులసారణీ; ఖోలిః(స్త్రీ).

అంబే. వి. అంబారవః; గోవత్సరవః

అంబేద. విణ. అల్పబుద్ధిః; అల్పధీః; మందబుద్ధిః; మూర్ఖః; మూఢః; అచతురః; అవిదగ్ధః; అప్రవీణః; అకుశలః; అప్రగల్భః; కాతరః.

అక. వి. 1. అగ్రజా. 2.పాచకస్త్రీ; పాచికా; అన్నసంస్కర్త్రీ; భక్ష్యకారీ; సూపకారీ. 3 ఆర్యా; మాననీయా; పుజనీయా; అర్చనీయా.

అకట.
అకటకట.
అకటకటా.
అకటా. } చూ. 7. *అంగద.*

అకటవికటము. వి. విపర్యయః; విపర్యాయః; పర్యయః; విపరీతతా; వైపరీత్యం; విపర్యాసః; వైలక్ష్యం; వైలక్షణ్యం; ప్రతికూలతా; ప్రాతికూల్యం; విరోధః; ప్రతిరోధః; విరుద్ధతా; పర్యవస్థా; విప్రతికారః; ప్రతిబంధితా; వ్యతిక్రమః; వ్యత్యయః; వ్యత్యాసః; అవకుటారం.

అకటావికటము. చూ. *అకటవికటము.*

అకరు(వు). వి. కేశరః; తంతుః (పుం); తంత్రం; పక్ష్మ(న్న.); అంశుః (పుం) సూక్ష్మసూత్రం; కింజల్కః; తంతులం; అలిమకః.

అకొ.
అకో. } అవ్య. కిము (అవ్య.)

అక్క. చూ. అక. 4. అ; అః; హా; అహహ; అహహా; హన్త; అహో; అహోవత్ (సర్వాణ్యవ్యయాని).

అక్కజపడు. అక. విస్మి(1గ. స్మయతే-స్మేతుం-స్మిత); విస్మితః - తా - తంభూ కుహకుహ(నామ. కుహకుహాయతే); చమత్కృతః-తా-తంభూ.

అక్కజము. *వి.* 1. విస్మయః; ఆశ్చర్యం; ఆశ్చర్యత్వం; చమత్కారః; చిత్రం; విచిత్రకం. 2. చూ. 4. *అంకపొంకములు.* 3.*విశే.*అశక్యః-క్యా-క్యం;అసాధ్యః;అసాధనీయః; అప్రాప్యః; అపార్యః;అక్షమః.

అక్కజుఁడు. *విశే.* మహాత్మా (న్) విశ్రుతః-మహాయశస్కః;ప్రసిద్ధః.ఉత్కృష్టః; శ్రేష్ఠః; మహాభాగః; ప్రతిష్ఠః;

అక్కజురాలు.*విశే.*మహాత్మా(న్)విశ్రుతా; మహాయశస్కా; ప్రసిద్ధా: ఉత్కృష్టా; శ్రేష్ఠా; మహాభాగా; ప్రతిష్ఠా.

అక్కట
అక్కటకట
అక్కటకటా
అక్కటక్కట
అక్కటక్కటా
అక్కటా } చూ. 7 *అంగద.*

అక్కటి. *విశే.* ప్రియకరః-రా-రం; ప్రియకృత్ (త్) హితః-తా-తం; ప్రియైషీ-(న్) షిణీ. షి; హితైషి(న్) సుహితః, హితకామః; హితకరః-రీ-రం; హితబుద్ధిః; ఉపకారశీలః; ఉపకారీ (న్)స్నిగ్ధః;హృదయాలుః;సుహృదయః; సుహృత్తమః; అనుకూలః; కృపాలుః; కృపాశీలః; అనుకంపకః; అనుకంపీ (న్) దయాలుః; కరుణాత్మా (న్) దయావాన్ (త్) లోకానుకంపనః; అద్రోహీ (న్) పరహితేచ్ఛుః; పరకల్యాణేచ్ఛుః; అనుగ్రాహీ (న్)

అక్కటిక. *వి.* ప్రీతతా; ప్రీతిః (స్త్రీ); ఉపకారశీలతా; స్నిగ్ధతా; స్నేహశీలతా; స్నేహః; కృపాలుతా; దయాలుతా; ప్రియతా; దయాశీలతా; కృపాశీలతా; దయా; కృపా; అనుగ్రహః; ప్రసాదః;

అక్కటికము. చూ. *అక్కటిక.*

అక్కడన్. *అవ్య.* చూ. *అందన్.*

అక్కడ. *వి.*1 తత్స్థానం; స దేశః; స ప్రదేశః. 2 పారః-రం; అంతః-తం; పర్యంతం; ప్రాంతః; సీమా; ఉత్తమావధిః (పుం); పరమావధిః.

అక్కరము. *వి.* అక్షరం; వర్ణః-ర్ణం; మాతృకా; అభినిష్ఠానః; అర్ణః

అక్కఱ. *వి.* 1 ఇచ్ఛా; అభిలాషః; అభిలషితం; స్పృహా; వాంఛా; ఈహా; కామః కామనా; కాంక్షా; ఆకాంక్షా; అభికాంక్షా; మనోరథః; అభిమతం; సమీహితం; లోభః; ఆశా; తృషా; తృష్ణా; ఇష్టిః (స్త్రీ) ఇష్టం; అభీష్టం; ఛందః (న.స్.) ఛందం; రుచిః (స్త్రీ) అభిరుచిః (స్త్రీ) మనస్కామనా; మనోభిమతం; అభీప్సా; లిప్సా; ఔత్సుక్యం, ఔత్కంఠ్యం; వశః; లాలసా; కౌతూహలం; కాంతిః (స్త్రీ); వసారం 2. ఆవశ్యకం కార్యం; ఆవశ్యక కార్యం; ఆకాంక్షితం కార్యం; 3. శ్రద్ధా; భక్తిః (స్త్రీ); ప్రత్యయః; విశ్వాసః; విశ్రంభః, ఆస్థా; నిష్ఠా. 4. ఉద్దేశః; అర్థః; తాత్పర్యం; ప్రయోజనం; ఉపయోగః. 5. హేతుః (పుం); కారణం; నిమిత్తం; నిదానం; నిబంధనం; ప్రయోజనం. 6. కర్మ (న. న్.) కార్యం; క్రియా, కృతిః (స్త్రీ) కృత్యం. 7. త్వరా; తూర్ణిః (స్త్రీ) త్వరణం; త్వరితం; సత్వరతా; సంభ్రమః; శీఘ్రతా; శైఘ్ర్యం; క్షిప్రతా, ద్రుతత్వం వేగః; ఆవేగితా; ఆవేగః; జవః, ప్రజవః, జూతిః (స్త్రీ) జూర్ణిః (స్త్రీ); తరస్ (న) రభసః, త్వరితగతిః; రంహతిః (స్త్రీ).

అక్కఱకాఁడు. *విశే.* ఇచ్ఛుః; అభిలాషీ (న్) ఆకాంక్షీ (న్) అర్థీ (న్) స్పృహయాలుః; సస్పృహః; సాకాంక్షః; ఈప్సుః; జిఘృక్షుః; ఆశంసుః.

అక్క-అగండఁడు. విశ. శ్రద్ధాలుః; శ్రద్ధావాన్ (న్) శ్రద్దధానః; విశ్వాసీ (న్) ప్రత్యయీ (న్)

అక్క-అపడు. అక. ఆవశ్యకః-కీ-కం-అపేక్షితః-తా.

అక్క-అపాటు. వి. ఆకాంక్షా; అభికాంక్షా; కాంక్షా; అపేక్షా-క్షణం; ఆవశ్యకతా.

అక్కలకర. వి. ఓషధివిశేషః (ఆక్రారా?)

అక్కలవాడ. పాచకస్త్రీస్థానం; పాచికావాటః.

అక్కలి. ఊర్మిః (పుంస్త్రీ); ఊర్మికా; జలోర్మిః; తరంగః; జలతరంగః; వీచిః (పుంస్త్రీ); భంగః; భంగః-గీ (స్త్రీ); భంగిః (స్త్రీ); కల్లోలః; ఉల్లోలః; జలలతా.

అక్కళించు. (సక.) న్యూనీకృ; అల్పీకృ; లఘూకృ; ఊనీకృ; న్యూన (నామ. న్యూనయతి) కన్ (నామ. కనయతి) హ్రస్ (ప్రే. హ్రాసయతి-యితుం-సిత)

అక్కసము. 1. చూ. అక్కటిక. 2. ఘర్మః; తాపః; సన్తాపః; ఆతపః; దాహః; ఉష్ణతా; ఔష్ణ్యం; ఉష్మః; ఉష్మా (న్. పుం.) ఔష్మ్యం; నిదాఘః; చండతా; తిగ్మతా; తైగ్మ్యం; అశిశిరతా; గ్రీష్మః.

అక్కసి. విశ. క్రుద్ధః; క్రోధీ (న్); కోపీ (న్); జాతామర్షః; రుష్టః; క్రోధాక్రాంతః; ఆగతమన్యుః; సామర్షః; కృతకోపః; కృతక్రుధః - ధా - ధం; సరోషః; రోషణః; సకోపః; సమన్యుః; అసూయుః; అసూయకః.

అక్కసు. చూ. 2. అంకపొంకములు.

అక్కసుకాడు చూ. అక్కసి.

అక్కి. వి. ఉదర్దః; విసర్పః, దద్రుః (పుం); దద్రూః (పుం).

అక్కిబిక్కిదండ. బాలక్రీడావిశేషః.

అక్కిలి. చూ. 4. అంకిలి.

అక్కిలిపడు. అక. (క్షుభ్) (4. గ. క్షుభ్యతి-క్షోభితుం-క్షుబ్ధ); విహ్వల్ (1. గ. హ్వలతి-లితుం-లిత) ఆకులీభూ; విక్లవః-వా-వం భూ; విషద్ (1. గ. సీ(షీ)దతి-దితుం-సన్న).

అక్కు. వి. ఉరస్ (న) వక్షస్ (న) భుజాంతరం; క్రోడం-డా.

అక్కుపక్షి. విశ. బుద్ధివిహీనః మూఢః; అజ్ఞః; నిర్బుద్ధిః; నిర్బోధః; అబుధః; అప్రాజ్ఞః; జడః; జడమతిః; మందః; బర్బరః; కుంఠకః; లటః; వైధేయః; బాలిశః.

అక్కుళ్లు. వి. శాలిధాన్య విశేషః.

అక్షింతలు. వి. బవ. అక్షతాః (పుం).

అగంద్రపాకు. వి. వృక్షవిశేషః

అగచాట్లపోతు. విశ. దుఃఖభాగీ (న్); దుఃఖానుభవీ(న్) దుఃఖభోగీ(న్) దుఃఖభోక్తా(తృ); దుఃఖీ(న్); దుఃఖితః; దుఃఖోపేతః.

అగచాట్లమారి. చూ. పై.

అగచాట్లు. చూ. 2. అంకిలి.

అగడారు. వి. నిందా; పరీవాదః, అపవాదః; ఆక్షేపః; ఘృణా; తిరస్కారః; గర్హా; పరిభాషణం; జుగుప్సా; కలంకః; కుత్సా; నిర్వాదః; అవర్ణః; ఉపాలంభః, ఉపక్రోశః;

అగడిత. వి. పరిఖా, ఖాతం; ఖేయం; ఖాతకం; ఖాతభూః, (స్త్రీ); ఖాతభూమిః; (స్త్రీ); ప్రతికూపః; ఉపకుల్యా; కుల్యా; ఖల్లః.

అగడ్త. చూ. పై.

అగడు. వి. 1. నక్రః; గ్రాహః; కుంభీరః; 2. చూ. అగడారు. 3. విశ. నిందార్హః నిందనీయః; గర్హణీయః; ఉపాలబ్ధవ్యః గర్హితః; దూష్యః; వాచ్యః.

అగడుపడు. అక. 1. నిందితః-తా-తంభూ; గర్హితఃభూ; ఉపాలబ్ధఃభూ; నింద్ (కర్మ. నింద్యతే) గర్హ్ (కర్మ. గర్హ్యతే) ఉపాలభ్ (కర్మ. లభ్యతే) ధిక్కృ (కర్మ. క్రియతే). 2. త్వర్ (1 గ. త్వరతే-రితుం-రిత) శీఘ్ర (నామ. శీఘ్రాయతే) స్ఖల్ (1 గ. స్ఖలతి-లితుం-లిత) సంభ్రమ్ (1గ. భ్రమతి: 4గ. భ్రమ్యతి-భ్రామ్యతి-భమితుం-భ్రాంత).

అగప. వి. తర్దూః (పుం) దారుహస్తకః; నారికేళకపాల నిర్మితాదర్వీ.

అగపడు. 1. అక. లబ్ధః-బ్ధా-బ్ధం-భూ; ప్రాప్తఃభూ; స్వవశీభూ; లభ్ (కర్మ. లభ్యతే) ప్రాప్ (కర్మ. ప్రాప్యతే); సంపద్ (కర్మ. సంపాద్యతే). 2. దృష్టః-ష్టా-ష్టంభూ; ఈక్షితఃభూ; ఆలోకితఃభూ; దృశ్ (కర్మ. దృశ్యతే) ఈక్ష్ (కర్మ. ఈక్ష్యతే); లక్ష (కర్మ. లక్ష్యతే) సమాలోక్ (కర్మ. సమాలోక్యతే) గోచరీభూ.

అగపాటు. వి. దర్శనం; ఈక్షణం; అవలోకనం; దృష్టివిషయీభవనం; దృష్టిగోచరీభవనం; దృశ్యత్వం.

అగబాటు. 1. చూ. అగపాటు. 2. క్లేశః; కష్టం; ఆయాసః; ప్రయాసః; దుఃఖం; బాధః-ధా; ఉపరోధః; పీడా; వ్యథా; తాపః; సంతాపః; ఆపద్ (స్త్రీ); ఆపత్తిః (స్త్రీ); విపద్ (స్త్రీ) విపత్తిః (స్త్రీ) దుర్దశా; దుస్థితిః (స్త్రీ); కష్టావస్థా; వ్యసనం; ఉపద్రవః; సంకటం.

అగరుట. వి. తీక్ష్ణతా, తైక్ష్ణ్యం; ధారాతీక్ష్ణతా; తేజస్ (న): తీవ్రతా, తిగ్మతా; తైగ్మ్యం; తీక్ష్ణాగ్రతా, శితాగ్రతా.

అగలు. వి. అగురుః-రువృక్షః (పుం) అగురు (న).

అగలుచు. (సక) భంజ్ (7 గ. భనక్తి-భంక్తుం; భక్త) భిద్ (7 గ. భినత్తి-భేత్తుం-భిత్త-భిన్న) ఖండ్ (10 గ. ఖండయతి-యితుం-డిత) విదృ (ప్రే. దారయతి-యితుం-దీర్ణ) స్ఫుట్ (ప్రే. స్ఫోటయతి-యితుం-స్ఫోటిత) రుజ్ (6 గ. రుజతి-రోక్తుం-రుక్త) క్షుద్ (7 గ. క్షుణత్తి-క్షోత్తుం-క్షుణ్ణ); శకలీకృ; దల్ (ప్రే. దాలయతి-యితుం-దాలిత) వ్యధ్ (4గ. విధ్యతి-వేద్ధుం-విద్ధ) ఛిద్ర్ (నామ ఛిద్రయతి- 2. ఉన్మూల్ (10గ. మూలయతి-యితుం-లిత) సమూలం ఉద్ధృ (1 గ. హరతి-హర్తుం-హృత); ఉత్పట్ (10 గ. పాటయతి-యితుం-టిత) ఉచ్ఛిద్ (7 గ. ఛినత్తి-ఛేత్తుం-ఛిన్న).

అగలుచ్చు. చూ. పై.

అగలుసత్తు. వి. గంధద్రవ్యవిశేషః

అగలుసొంటి. వి. గీతం; గానం; గీతిః (స్త్రీ); గాయనం; గేయం; గాథా; గాః; గం; ఖేలిః (స్త్రీ); కాకలీ; సంగీతం.

అగవాళ్లు. వి.బవ. లఘుపాదుకే(ద్వి)లఘూపానహౌ (స్త్రీ. ద్వి. వ).

అగవు. చూ. 6 అక్కలు.

అగసాట్లమారి. చూ, అగచాట్లపోతు.

అగసాలి. వి. స్వర్ణకారః; సువర్ణకారః; హేమకారః; రుక్మకారః; నాడింధమః; హేమలః; కలాదః; కణాదః; గౌంజికః.

అగసాలె. చూ. పై.

అగసి. వి. అతసీ; ఉమా, క్షుమా; క్షౌమీ; శణం; మసీనా; మసృణా; సువర్చలా; మాలికా.

అగాదు. వి గోలాయుధాదిషు అగ్నిప్రక్షేపః.

అగావు. వి. న్యాసః; నిక్షేపః; ఆధిః (పుం.) ఆధానం; ఉపన్యాసః; బంధకః; ఉపనిధిః (పుం.); ఉపనిక్షేపః; ఉపనిధానం; ఔపనిధికం; అన్వాధిః (పుం.) పణః; పరిపణనం; ఆధమనం; ఆధీకరణం.

అగిని. చూ. అంటనిజేజే.
అగిసియ. } చూ. అగసి.
అగిసె. }
అగు. (అక.) భూ (1 గ. భవతి-భవితుం-భూత) సంభూ; సంపద్ (4 గ. పద్యతే-పత్తుం-పన్న) జన్ (4గ. జాయతే-జాత)
అగున్. అవ్య. బాఢం; ఆమ్; హుమ్; సత్యం; తథేతి; పరమం; ఏవం; ఓం; అథకిం; స్వీకృతం.
అగుగదే. చూ. 4. అక్క.
అగుగాక. చూ. అగున్.
అగుబొమ్మ. అవ్య. బాఢం; సత్యం; అస్తు; ఏవం.
అగుదెంచు. (అక.) చూ. అగు.
అగుర. } చూ. 4 అక్క.
అగురా. }
అగురు. వి.వీరణం (సుగంధిః తృణ విశేషః)
అగులు. 1.అక. భంజ్ (కర్మకర్తరి. భజ్యతే) భిద్ (కర్మకర్తరి. భిద్యతే); విచ్ఛిద్ (క.క. విచ్ఛిద్యతే) త్రుట్ (4 గ. త్రుట్యతి-త్రుటితుం-త్రుటిత) విదౄ (కర్మణి. దీర్యతే) స్ఫుట్ (6 గ. స్ఫుటతి స్ఫుటితుం-స్ఫుటిత) శకలీభూ. 2. స్యంద్ (1గ. స్యందతే-దితుం,స్యన్న) స్రు (1 గ. స్రవతి-స్రోతుం-స్రుత); చ్యుత్ (1 గ. చ్యోతతి-చ్యోతితుం-చ్యుత) శ్చ్యుత్ (శ్చ్యోతతి-శ్చ్యోతితుం-శ్చ్యుత) క్షర్ (1 గ. క్షరతి-రితుం-క్షరిత); రా (4 గ. రీయతే-రేతుం-రాణ) స్రంస్ (1 గ. స్రంసతే-సితుం-స్రస్త) పత్ (1 గ. పతతి-తితుం-తిత) భ్రంశ్ (4 గ. భ్రశ్యతి-భ్రంశితుం-భ్రష్ట) భ్రశ్ (1గ. భ్రంశతే-భ్రంశితుం-భ్రష్ట); గల్ (1 గ. గలతి-లితుం-లిత); చ్యు (1గ. చ్యవతే-చ్యోతుం-చ్యుత); ధ్వంస్ (1 గ. ధ్వంసతే-సితుం-ధ్వస్త) లంబ్ (1 గ. లంబతే-బితుం; లంబిత).
అగ్గపడు. అ.క.చూ. 1 అగపడు.
అగ్గపాటు. చూ. అగపాటు.
అగ్గము. వి. 1 గోచరతా గోచరీభవనం; విషయీ భవనం. 2. చూ. 2. అంకియ.
అగ్గలము. వి. 1. అధికతా; ఆధిక్యం; అతిరేక్యం; అతిశయ్యం;ఉద్రేకః; ఉపచయః; అతిరిక్తతా;ఉత్సేకః;భృశతా; భార్శ్యం; భ్రశిమా(న్) ఉత్కర్షః; గాఢతా; అత్యంతికతా; సమభిహారః; ఏకాంతత్వం; అపరిమితత్వం; బాహుల్యం; ప్రాచుర్యం; 2. చూ. 4. అంకపొంకములు.
అగ్గలించు. 1. అక. వృధ్ (1 గ. వర్ధతే-ర్ధితుం-వృద్ధ); ఏధ్ (1 గ. ఏధతే-ఏధితుం-ఏధిత) ఋధ్ (5 గ. ఋధ్నోతి 4 గ. ఋధ్యతి-అర్ధితుం-ఋద్ధ; ఉపచి కర్మ. చీయతే) ప్యై (1గ. ప్యాయతే-ప్యాతుం-ప్యాత): పుష్ (4 గ. పుష్యతి-పోష్టుం-పుష్ట); స్ఫాయ్ (1గ.స్ఫాయతే-యితుం-స్ఫీత) వృద్ధింఇ (2గ. ఏతి-తుం-ఇత) స్ఫీతీభూ; విస్తౄ (కర్మ. స్తీర్యతే) వ్యాప్ (5 గ. ఆప్నోతి-ఆప్తుం; ఆప్త); వితతీభూ 2. చూ. అంగవించు.
అగ్గలిక. వి. 1. కౌతూహలం; కుతూహలం; కౌతుకం; అత్యభిలాషః; అతిస్పృహా; అతివాంఛా; అతిశయేచ్ఛా; తైక్ష్ణ్యం; తీక్ష్ణతా; ఉత్తాపః; ఉచ్చండతా; ప్రచండతా; వ్యగ్రతా; ఔత్సుక్యం; ఉద్యోగః; ప్రౌఢిః (స్త్రీ) రభసః; ఆగ్రహః; గర్ధః; ఉష్మః; 2. చూ. 2. అంగద. 3. వినోదః; క్రీడా; విహారః; ఖేలా; ఖేలనం; విలాసః; కౌతుకం; క్రీడాకౌతుకం కేలిః; (పుం.) కేలీ (స్త్రీ); లీలా; దేవనం; పరిహాసః; నర్మ (న్ న.); కూర్దనం; రాసేరసః; 4. శౌర్యాక్రమః; విక్రమః; శౌర్యం; వీర్యం; రణశౌర్యం;

రణోత్సాహః; పౌరుషం; కృతపౌరుషం; అతిశక్తితా; జనౌజస్ (న.): ప్రౌఢిః (స్త్రీ): కర్మోదారం. 5. శ్రేష్ఠతా; శ్రైష్ఠ్యం; విశిష్టతా; వైశిష్ట్యం; వైశేష్యం; ప్రధానతా; ప్రాధాన్యం; ఉత్కృష్టతా; ఉత్కర్షః; ప్రముఖత్వం; ప్రభవిష్ణుతా; ప్రాగ్భావః; ఆధిక్యం; ఊర్ధ్వ స్థితిః; ప్రాబల్యం; జ్యేష్ఠతా; వరిష్ఠతా; బలీయస్త్వం; పరిబ్రఢిమా(న్. పుం.)

అగ్గలికము. చూ. 4. అగ్గలిక.

అగ్గి. 1. చూ. అంటని జేజే; 2. చేతనాచేతనాగ్నిః.

అగ్గించు. సక. ప్రశంస్ (1 గ. శంసతి-సితుం-శస్త); స్తు (2 గ. స్తౌతి-స్తోతుం-స్తుత); శ్లాఘ్)1 గ. శ్లాఘతే-ఘితుం-ఘిత-10 గ. ఘయతి-యితుం-శ్లాఘిత); కృత్(10గ. కీర్తయతి-కీర్తితుం-కీర్తిత) ఈడ్ (2 గ. ఈట్టే-డితుం-డిత); ప్రసమీడ్; వర్ణ (10 గ. వర్ణయతి-యితుం-వర్ణిత) వంద్ (1 గ. వందతే-దితుం-దిత); విఖ్యా (2గ. ఖ్యాతి-తే-తుం-త); ప్రథ్ (10గ. ప్రథయతి-తే-యితుం-త); ను (2గ. నౌతి-నోతుం-నుత); అభిను; పణ్ (10 గ. పణతే; పణాయతి-తే-యితుం-ణితుం-పణిత); ఋచ్ (6 గ. ఋచతి-అర్చితుం-అర్చిత); ఈల్ (1 గ. ఈలతే-లితుం-లిత).

అగ్గింపు. వి. ప్రశంసా, స్తుతిః(స్త్రీ); స్తవః; శ్లాఘా; శంసా; ప్రశంసనం; సంస్తవః; స్తవనం; కీర్తనం; అనుకీర్తనం; స్తోత్రం; స్తోతృత్వం; ఈడా; నుతిః (స్త్రీ); నవః; నవ్యః; వర్ణనం-నా; వందనా;వ్యావృత్తిః (స్త్రీ);) సామీచీ.

అగ్గికంటి. చూ. *అంగమొలవేల్పు.*

అగ్గిచూలి. వి. కార్తికేయః; కృత్తికాసుతః; షాణ్మాతురః; బాహులేయః; విశాఖః; స్కందః; మహాసేనః; సేనాపతిః (పుం) సేనానీః; అగ్నిభూః; అగ్నిభువః; కుమారః; గంగాపుత్రః; శరజన్మా (న్)శరజః; పార్వతీనందనః; షడాననః; షణ్ముఖః; ద్వాదశలోచనః; ద్వాదశకరః; తారకజిత్; తారకారిః; క్రౌంచదారణః; గుహః;శక్తిధరః;శక్తిభృత్;శిఖివాహనః.

అగ్గితత్తడి. వి. మేషః; ఉరభ్రః; మేఢ్రః; మేండః; మేంఢః-ఢకః; మేరః; అవిః(పుం) ఏడకః; ఊర్ణాయుః (పు); ఉరణః-ణకః; రోమశః; లోమశః; వృష్ణిః; ఛీడః; హుడుః; సంఫాలః; సంస్ఫాలః.

అగ్గిబొడి. వి. కరదీపః; కరదీపికా.

అగ్గువ. వి. సుమూల్యం; అల్పమూలతా; అల్పార్ఘత్వం; మూల్యన్యూనతా; సులభతా.

అగ్గెడన్ (అవ్య) చూ. అందన్.

అచటన్. చూ. *అందన్.*

అచటు. చూ. 1. *అక్కడ.*

అచాటము. విశ. పృథుః-పృథుః-పృథు; విశాలః; విపులః.

అచొటు. చూ. 1. *అక్కడ.*

అచ్చ. విశ. 1. శుక్లః; ధవలః; శ్వేతః; సితః; వలక్షః. 2. నిర్మలః - లా-లం; విమలః; అమలః; అమలీ(న్) మలహీనః; శుద్ధః; 3. క్రివిశ. కేవలం, మాత్రం; ఏకాంతతఃకుట్టారం.4.విశ.ఘనః-నా-నం; సాంద్రః; నిబిడః; అవిరలః; నీరంధ్రః; శ్యానః; స్త్యానః; 5. అచ్ఛః; స్వచ్ఛః

అచ్చటన్. అవ్య. చూ. *అందన్.*

అచ్చటు. చూ. 1. *అక్కడ.*

అచ్చనగండ్లు. 1.బాలికాక్రీడా విశేషః. 2. అస్యాంక్రీడాయాముపయుక్తాః గోలాకార శిలాఖండాః.

అచ్చనగల్లు చూ. 2. పై.

అచ్చనగాయలు. వి. బాలికా క్రీడావిశేషః.

అచ్చనగుండ్లు. చూ. *2. అచ్చనగండ్లు.*
అచ్చనలు. వి. బాలికాక్రీడావిశేషః.
అచ్చము. చూ. అచ్చ.
అచ్చరము. చూ. *అక్కరము.*
అచ్చరలు. వి. (బవ) అప్సరాః (స్. స్త్రీ); అప్సరా; స్వర్వేశ్యా.
అచ్చలము. 1. చూ. 2. *అంకపొంకములు.* 2. చూ. 3. *అంగద.*
అచ్చలించు. అక. క్రుధ్ (4గ. క్రుధ్యతి-క్రోద్ధుం-క్రుద్ధ); రుష్ (4.గ. రుష్యతి-రోషితుం-రుష్ట) కుప్ (4.గ. కుప్యతి-కోపితుం-కుపిత) అసూయ్. (నామ. అసూయతి-తే-యితుం-యిత).
అచ్చిక. వి.న్యూనత్వం-తా; అల్పత్వం-అల్పతా; ఊనత్వం-తా. స్తోకతా-త్వం.
అచ్చికబుచ్చిక. వి. ఐకమత్యం; ఏకత్వం; పరస్పరస్నేహః; ఐక్యం; అభేదః; భేదబుద్ధ్యభావః.
అచ్చికబుచ్చికము. 1. చూ. *అచ్చికబుచ్చిక.* 2. ప్రీతివచస్ (న) ప్రియభాషణం; ఇష్టభాషణం; చాటూక్తిః (స్త్రీ), చాటుః (పుం) లాలనవచః; మధురవాక్యం; మధురవచః.
అచ్చివచ్చు. *అక.* శుభకరః-రా-రం భూ; లాభకరః భూ; శ్రేయస్కరః భూ.
అచ్చు. వి. 1.ఇక్షుసారః; ఇక్షురసక్వాథః; మధుధూలిః (స్త్రీ); ఖారః; శర్కరాఖారః; రసికా; మధురం; గుడః; గుడకం; రసజః; ద్రవజః; సితాదిః (పుం) ఫాణిః (స్త్రీ).2. ప్రతిబింబః-బం; ప్రతిచ్ఛాయా; ఛాయా; ఛాయాత్మా (న్) ప్రతిభాసః; ఆభాసః; ప్రతిమా; ప్రతిరూపం; ప్రతిమూర్తిః (స్త్రీ); ప్రతిఫలం-లనం; ప్రతికృతిః (స్త్రీ). 3. చూ. 1. *అంగము.* 4. ముద్రా; ముద్రికా; ముద్రాంకః - కనం; ముద్రాంకనయంత్రం. 5. తంతువాయసాధనవిశేషః. 6. చూ. 5. అచ్చము. 7. అక. ధృ(10.గ ధారయతి-యితుం-ధారిత); ఋణీ (న్) ఋణవాన్ భూ. 8. సక. దా (3గ. దదాతి-యచ్ఛతి-దత్తే-దాతుం-దత్త) ప్రదా; దద్ (1గ. దదతే-దితుం-దత్త) ప్రతిపద్ (ప్రే. పాదయతి). ఋ (ప్రే. అర్పయతి); వితౄ. (1గ. తరతి-రితుం-రీతుం-తీర్ణ) విశ్రణ్ (10గ. శ్రణతి- శ్రాణయతి-తే-శ్రాణితుం-శ్రాణిత); త్యజ్ (1గ. త్యజతి-క్తుం-క్త); విసృజ్ (6గ. సృజతి-స్రష్టుం-సృష్ట); గ్రహ్ (ప్రే. గ్రాహయతి); దిశ్ (6గ. దిశతి-దేష్టుం-దిష్ట); అహ్వా (1గ. హరతి-ర్తుం-హృత); 9. నిష్కృతిం దా; ప్రతిఫలం దా; శుధ్ (ప్రే. శోధయతి); పరిశుధ్; నిస్తారం కృ; నిష్కృ; క్షతిపూరణం కృ.
అచ్చుకట్టు. సక. 1. వియుజ్ (7.గ. యునక్తి-యుంక్తే-యోక్తుం - యుక్త - 10.గ.-యోజతి-జయతి-యోజయితుం-జిత); విభిద్ (7.గ. భినత్తి-భేత్తుం-భిన్న) విశ్లిష్ (10.గ. శ్లేషయతి-తే-యితుం-షిత) విచ్ఛిద్ (7.గ. ఛినత్తి-చ్ఛేత్తుం-ఛిన్న); విగమ్ (ప్రే. గమయతి) పృథక్ కృ; విభజ్ (1.గ. భజతి-తే-భక్తుం-భక్త) వివిచ్ (3.గ. వేవేక్తి-వేవిక్తే. 7.గ. వినక్తి-వింక్తే-వేక్తుం-విక్త); 2. సస్యక్షేత్రాణి-కేదారాన్ - నిర్మా (2గ. మాతి. 3గ. మిమీతే. 4గ.మీయతే-మాతుం - మిత).
అచ్చుకుప్ప. విణ. ధనీ - నినీ - ని (న్); ధనవాన్ - వతీ - వత్(తీ), సధనః; మహాధనః; విత్తవాన్; వసుమాన్; ధనికః; ధనాఢ్యః; ధనసమృద్ధః; లక్ష్మీవాన్(త్); శ్రీమాన్(త్); సమృద్ధః; ఇభ్యః; ఆఢ్యః.

అచ్చుకొను. *సక.* ఋణంశుధ్(10*గ.* శోధయతి-యితుం-ధిత)-అపనీ (1*గ.* నయతి-నేతుం-నీత)-వినీ-అపాకృ; ఋణసంశోధనం కృ; ఋణసిద్ధిం కృ; ఋణముక్తిం కృ.

అచ్చుగూటము. *వి.* ముద్రణశాలా; ముద్రాక్షరశాలా; ముద్రాంకనశాలా; ముద్రాయంత్రాలయః-యం; యంత్రాలయః.

అచ్చుఎద్దు. *వి.* స్వేచ్ఛాచరః (ముద్రాంకితః) వృషభః-వృషః-పుంగవః-ఋషభః-గౌః(పుం)-బలీవర్దః-ఉక్షా(న్.పుం)-సౌరభేయః-గోనాథః-కకుద్మాన్ (త్)-అనడ్వాన్(దుహ్. పుం.) భద్రః.

అచ్చుదల. *వి.* 1. ఋణం; ధారః-రణా; ఉద్ధారః; ప్రామీత్యం; ప్రాణీత్యం; అపమిత్యకం; పర్యుదంచనం. 2. శుభకరత్వం; శ్రేయస్కరత్వం; లాభకరత్వం.

అచ్చుపడు. *అక.* వ్యక్తః-క్తా-క్తం-క్తి-అభివ్యక్తః-క్తి-స్పష్టః-ష్టి-స్ఫుటః-టీ-ప్రేక్షణీయః-ప్రత్యక్షః-క్షీ-క్షూ.

అచ్చుపాటు. *వి.* స్పష్టతా; వ్యక్తత్వం; ప్రత్యక్షత్వం; స్ఫుటతా.

అచ్చెరుపాటు. *చూ.* 1. *అక్కజము.*

అచ్చెరువు. *చూ.* 1. *అక్కజము.*

అచ్చెరువుపడు. *అక.* *చూ.* *అక్కజపడు.*

అచ్చెరువుపాటు. *చూ.* *అక్కజము.*

అచ్చోటు. *వి.* 1. *చూ.* 1. *అక్కడ* 2. యోనిః (పుం.స్త్రీ) యోనీ; ఉపస్థః; స్త్రీభగః.

అచ్చొత్తు. *సక.* ముద్ర(నామ. ముద్రయతి) ముద్రీకృ; ముద్రితం-తాం-తం-కృ-; ముద్రాంకితంకృ; ముద్రాక్షరీకృ; అంక్ (10 *గ.* అంకయతి-తే-యితుం-అంకిత).

అచ్చోటు. 1. *చూ.* *అక్కడ.* 2. *చూ.* 2. *అచ్చోటు*

అజారము. *వి.* 1. అంగనం; ప్రాంగణం; చత్వరం; చతుఃశాలం-లా; అభ్యంతర చతుశ్శాలకః; అజిరం; గృహాంగణం; గృహప్రాంగణం; ప్రకోష్ఠః. 2. *చూ.* 3. *అంగడి.*

అజ్జ. *వి.* 1. సమయః; కాలః; వేలా; దిష్టః; అనేహాః (స్. పుం.) హరిమా (న్. పుం.); సర్వమూషకః; భసన్తః; అమసః, జహాకః. 2. *చూ.* 1. *అంజ.* 3. *అవ్య.* అహో; అహోవత్ హంత. 4. కుశలతా; కౌశల్యం; నిపుణతా; నైపుణ్యం; ప్రవీణతా; ప్రావీణ్యం; పటుతా; పాటవం; విచక్షణతా, వైచక్షణ్యం; చతురతా; చాతుర్యం; యుక్తిః (స్త్రీ); యుక్తిమత్త్వం; విజ్ఞతా; అభిజ్ఞతా; విదగ్ధతా; వైదగ్ధ్యం;

అజ్జము. *వి.* (వేదే) అనువాకః.

అజ్జరె.
అజ్జరే. } *అవ్య.* *చూ.* 3. *అజ్జ.*

అజ్జవాలు. *వి.* కుక్కుటః; చరణాయుధః; నఖాయుధః; స్వర్ణచూడః; తామ్రచూడః; తామ్రశిఖి(న్. పుం.) శిఖి(న్) శిఖండి (న్) శిఖండికః; కృకవాకుః(పుం.)కలవికః; కాలజ్ఞః; ఉషాకలః, విశావేదీ (న్) రాత్రివేదీ(న్) యామఘోషః; రసాఖనః; సువర్ణః; పూర్ణకః.

అజ్జా.
అజ్జారె.
అజ్జారే.
అజ్ఝారే. } *చూ.* 3. *అజ్జ.*

అఁట. *అవ్య.* కిల; ఇతిహ. (అప్రత్యక్షకథాకథనాదిషు వాక్యాన్తే ఉపయుజ్యతే)

అఁటన్. *అవ్య.* *చూ.* *అందన్.*

అట. *చూ.* 1. *అక్కడ.*

అటన్. *అవ్య.* *చూ.* 2. *అక్కడ.*

అటక. *వి.* ఉపరికోష్ఠః; ఉపరి స్థకోష్ఠః; ఉపరిస్థః ప్రకోష్ఠః; అట్టః-అట్టాలః.

అటకమామిడి. *వి.* పునర్నవా; శోథఘ్నీ. (ఓషధివిశేషః).

అటకలి. *వి.* అభ్యంగతైలాపహారి పిష్టం-చూర్ణం-క్షోదః.

అటను. *చూ.* *అంటిక*

అటుమటు. వి.1. కపటః-టం-వ్యాజః; ఛలం-అనం; కైతవం; కూటః-టం; మాయా; దంభః; ఉపధిః(పుం) వంచనం-నా; ప్రవంచనా; ప్రలంభః; అతిసంధానం; అభిసంధిః(పుం)-ధానం; ప్రపంచః; ప్రతారణం-ణా కుహకః; వ్యాకూతిః(స్త్రీ); సంకృత్(న); సంశ్వత్(న); నిమీలికా; దండాజినం; స్థగితం. 2. అపలాపః; గోపనం; అపిధానం; స్థగనం; అపవారణం; నిహ్నవః; ఆవరణం; ఛాదనం; గుప్తిః. 3. అనృతం; అసత్యం; వితథం; అతథ్యం; అలీకం; అనృతవాక్యం; మృషావాక్యం; మృషోక్తిః(స్త్రీ) మృషోద్యం; మిథ్యోక్తిః(స్త్రీ); మిథ్యావాదః; మృషావాదః; మిథ్యాభాషణం; అసత్ప్రవాదః; అసత్యభాషణం; అనృతోక్తిః(స్త్రీ); మిథ్యావచనం; అసత్యవచనం; మృషాభిధానం. 4. చూ. 3. *అంగద.* 5 *విణ* నిరర్థకః-కా-కం; అనర్థః; అనర్థకః; అనుపయోగీ(న్); నిష్ప్రయోజనః; నిరుపయోగః; అప్రయోజకః; అనుపయుక్తః; అసార్థకః; అపార్థః; కదర్థః; కిమర్థః; నిష్కారణః; ఉపయోగహీనః; విఫలః; నిష్ఫలః; అయోగ్యః; అనుపపన్నః; వృథా.

అటుమటుకాఁడు. *విణ.* వంచకః; ప్రతారకః; ప్రవంచకః; విప్రలంభకః; కపటీ(న్); దంభకః, కితవః; కూటకారః; కుహకః; నాటకీటః; దాంభికః.

అటుమటుము. వి. 1. చూ. 3. *అటుమటు* 2. చూ. 5. *అటుమటు.*

అటుమటించు. 1. *అక.* ఛల్ (1 *గ.* చలతి-లితుం-లిత) స్కృ(1*గ.*సరతి-సర్తుం-స్మృత); చర్ (1*గ.* చరతి-రితుం-రిత); ఇంగ్ (1 *గ.* ఇంగతి-గితుం-గిత); చుప్ (1 *గ.* చోపతి-పితుం-పిత); అంహ్ (1*గ.* అంహతే-హితుం-హిత); కంప్ (1*గ.* కంపతే-పితుం-పిత); స్ఫుర్ (6*గ.* స్ఫురతి-రితుం-రిత); వేప్ (1*గ.* వేపతే-పితుం-పిత); హ్వల్ (1*గ.* హ్వలతి-లితుం-లిత) 2. *సక.* వంచ్ (ప్రే-వంచయతి-తే); ప్రలభ్ (1*గ.*లభతే-బ్ధుం-లబ్ధ); విప్రలభ్; ఛల్ (నామ. ఛలయతి); ప్రతౄ(ప్రే. తారయతి); ముహ్ (ప్రే. మోహయతి); భ్రమ (ప్రే. భ్రామయతి); భ్రాంతింజన్ (ప్రే. జనయతి); ప్రలుభ్ (ప్రే. లోభయతి); లతిసంధా (3*గ.* దధాతి-ధాతుం-హిత); అభిసంధా; వ్యచ్ (6*గ.* విచతి-వ్యచితుం-చిత) దంభ్ (5*గ.* దభ్నోతి-దంభితుం-దబ్ధ). 3. చూ. 4.*అంకించు.*

అటుమటింపు. చూ. 2. *అటుమటు.*

అటుమటీఁడు. చూ. *అటుమటుకాఁడు.*

అటుమర. *విణ.* 1. చూ. 5. *అటుమటు.* 2. వి. పలాయనం; విపలాయనం; ప్రపలాయనం; ద్రావః; ద్రవః; ధావనం.

అటుమరింపు. చూ. 2. *అటుమర.*

అటి. *విణ.* ఏవంవిధః-ధా-ధం; తథావిధః. ఏవంరూపః; తాదృశః-శీ-శం; తాదృక్ (శ్) (పుం. స్త్రీ. న.) తాదృక్షః-క్షా-క్షం.

అటిక. వి. ప్రతులాల్పభాండం; ఉఖా; ఉషా.

అటికమామిడి. చూ. *అటుకమామిడి.*

అటు. *అవ్య.* తథా; తథైవ; తద్వత్; తథా విధేన.

అటుక. చూ. *అటిక.*

అటుకులు. వి.బ.వ. పృథుకః-కం; ధాన్యచమసః.

అటులన్. *అవ్య.*
అటులు. *అవ్య.* } చూ. *అటు.*

అటువంటి. *విణ.* చూ, *అటు.*

అటువలె. *అవ్య.* తథా; తద్వత్.

అటె. 1. *అవ్య.* చూ. 4. *అక్క.* 2. *అవ్య.* ఐతః; తాంతః. 3. *అవ్య.* చూ. *అకో.*

అట్టు. 1. చూ. 1. అంటు. 2. కబంధః; అప మూర్ధకళేబరం. 3. పాదుకానిర్మిత్యై స జ్జితం చర్మ.

అట్టుచెమ్మ. వి. వరాట క్రీడావిశేషః.

అట్టుడి. వి. అట్టః, యుద్ధాదిసమయేనిర్మితం అగ్రగృహం.

అట్టుము. వి. కాండః (వేదే)

అట్టి. విశ. చూ. అటి.

అట్టిక. చూ. అటిక.

అట్టిఁడు. విశ. తాదృశః; తాదృక్ (శ్); తాదృశః; తత్తుల్యః; తత్సదృశః; తద్విధః;

అట్టియ. చూ. అంటులు.

అట్టివాఁడు. } చూ. అట్టిఁడు.
అట్టిఁడు

అట్టు. వి. 1. అపూపవిశేషః. 2. అవ్య.చూ. అటు.

అట్టుక. చూ. అటుక.

అట్టుప్పు. చూ. అంటుప్పు.

అట్టులన్. అవ్య. } చూ. అటుక.
అట్టులు. అవ్య.

అట్టువ. చూ. అటుక.

అట్టువోలెన్. అవ్య. చూ. అటు.

అట్టె. చూ. అటె.

అట్టెడ. వి. గోణీ; శాణకోషః; స్థూలకోషః; శాణమయకోషః; స్యూతః; స్యోతః; స్యూతిః (స్త్రీ); స్యూనః; స్యోనః; ప్రసేవః; శాణపుటః; ధౌతకటః; (అట్టెడశబ్దః విశేషతః అధకమిత్యగోణీవాచకః). 2. సేతుః (పుం.) పిండలః; పిండిలః; ధరణః; సంవరః; సంబరః. 3. పిటకః; పేటకః; పేటా; డలకం; డల్లకః; కరండః; కండోలః; మంజూషా. 4. చాలనీ-నం; ధాన్యచాలనీ; శోధనీ; ధాన్యశోధనీ; ప్రస్ఫోటనం-నీ; తితఉః(పుం.); తితఉ(న) నిర్గలనయంత్రం; పాటీరః; శతపోనః. 5. శాణదండాదినిర్మితః కూర్చః (ధాన్యాది స్థలోష్టాద్యపాకరణార్థః).

అట్టెడి. చూ. అట్టడి.

అట్టెము. చూ. అట్టము.

అట్లు. అవ్య. చూ. అటు.

అట్లొట్లు. వి.బవ. వర్షాంత జలబిందవః.

అడ. వి. 1. పిండః-డం; స్థూలం; ఘనః; స్థూలభాగః; స్థూలాంశః; గండః; గండశర్కరా; ఘనౌఘః. 2. ఆకృతిః(స్త్రీ); ఆకారః; రూపం; మూర్తిః(స్త్రీ); సంస్కారః; సంస్థానం; ధరిమా (న్. పుం.); విగ్రహః; వపుః; వర్ష్మ(న్.న.).

అడకత్తు. వి. శంకులా; పూగదళనీ; పూగిఫలకర్తరీ.

అడకత్తెర. చూ. పై.

